నవతెలంగాణ

మహబూబ్‌నగర్

బుధవారం | ఫిబ్రవరి 19, 2025 | www.navatelangana.com

ఇసుక సరఫరా చేయాలని వినతి

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

ఇసుక ఉచితంగా సరఫరా చేయాలని నిర్మాణరంగ సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ విజయేంద్ర బోయినికి భవన నిర్మాణ కార్మిక సంఘం మంగళవారం వినతి పత్రం ఇచ్చారు.భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వరదగాలన్న, నాయకులు కంకర కృష్ణయ్య, సిబిటియు జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వేణుగోపాల్, భవనిర్మాణ కార్మిక సంఘం జిల్లా కోశాధికారి తిరుమలయ్య ఆమెతో కలసి మాట్లాడారు.. జిల్లాలో ఇసుకను బడుగు బలహీన వర్గాలకు ,ఇందిరమ్మ ఇండ్లకు ఉచితంగా సరఫరా చేయాలన్నారు. జిల్లాలో డీసీఎల్ ఆఫీసులో పెండింగ్ లో ఉన్న భవన నిర్మాణ కార్మికుల పెండింగ్ క్లెయిమ్ లను తక్షణమే పరిష్కరించాలన్నారు. వెల్ఫేర్ బోర్డులో అడ్వైజర్ సభ్యులుగా అన్ని కార్మిక సంఘాల నుంచి నియమించాలని. వెల్ఫేర్ బోర్డులో జరుగుతున్న అవినీతిని అరికట్టాలని ,డీసీఎల్ లేబర్ కమిషనర్ ఆఫీస్ లో పెండింగ్లో ఉన్న కార్మిక సంఘాల రిజిస్ట్రేషన్ లను వెంటనే చేయించాలన్నారు. భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డు రెన్యువల్ బీమా కార్డులు, కొత్తగా నమోదు చేసుకునే కార్డులు, క్లెయిమ్స్ తదితర వాటికి ఆన్లైన్లో రావడంలేదని, వీటిని పరిష్కరించి భవనిర్మాణ కార్మికులకు న్యాయం చేయాలన్నారు.

బిఈడి కళాశాల ను అభివృద్ధి చేస్తాం: ఎమ్మెల్యే



మహబూబ్ నగర్ : బిఈడి కళాశాల ను అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం 2 లక్షలు రూపాయల ఎస్డిఎఫ్ నిధుల ద్వారా విద్యార్థులకు నూతనంగా నిర్మించిన శౌచాలయాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. మన కళాశాలను, పాఠశాలలను అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ప్రభుత్వ విద్యా సంస్థల్లో ఎస్సీ ఎస్టీ, బీసీ మైనారిటీ పేద విద్యార్థులు చదువుకుంటారని వారికి వీలైనంతవరకు సౌకర్యాలు కల్పించాలని అది మనందరి బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. ఈ కళాశాల అతి పురాతనమైనదని అందుకే త్వరలో కళాశాలలకు పూర్తిస్థాయిలో నూతన భవనాన్ని నిర్మించేందుకు ప్రణాళికలు అందించమని కళాశాల సిబ్బందికి సూచించారు. మహబూబ్ నగర్ ను ఎడ్యుకేషనల్ హబ్ గా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని, ఒక్క వ్యక్తితో అది సాధ్యం కాదు కాబట్టి , ప్రతి ఒక్కరు కూడా తమ వంతు సహాయ సహకారాలు అందించాలని ఆయన ఆదేశించారు.అనంతరం కళాశాల విద్యార్థులు , విద్యార్థి నిలు అధ్యాపకులు ఎమ్మెల్యేని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎం గోవిందరాజులు,ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నాయకులు సుధాకర్ రెడ్డి, రామచంద్రయ్య, రాజు గౌడ్, మోయిజ్, ప్రవీణ్ కుమార్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

కింగ్ షోటోకాన్ విద్యార్థులకు ఘన సన్మానం

మహబూబ్ నగర్ : విద్యార్థులు చదువుతోపాటు కరాటే మార్షల్ ఆర్ట్స్, ఇతర క్రీడల్లో ప్రతిభచాటాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎస్.వినోద్ కుమార్ అన్నారు. నారాయణపేట పట్టణంలో ఇటీవలే జరిగిన 24వ జాతీయస్థాయి కరాటే చాంపియన్షిప్ లో మెరుగైన ప్రతిభ కనబరిచి పతకాలు సాధించిన కింగ్ షోటోకాన్ కరాటేడూ ఇండియా విద్యార్థులను మంగళవారం జిల్లా కేంద్రంలో వినోద్ కుమార్ అభినందించి శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ఆయన మాట్లాడుతూ మార్షల్ ఆర్ట్స్ తో శారీరక ధృడంగా ఉండవచ్చని అన్నారు. ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి నియోజకవర్గంలో విద్యాభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నట్లు తెలిపారు. రానున్నది పరీక్షల సమయమని, విద్యార్థులు పట్టుదలతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. కింగ్ చోటకన్ కరాటే అకాడమీ విద్యార్థులు నేపాల్, వైజాగ్ అంతర్జాతీయ స్థాయిలలో రణిస్తూ మహబూబ్‌నగర్ జిల్లాకు గుర్తింపు తెస్తున్నందుకు శిక్షణ అందజేస్తున్న మాస్టర్ జహంగీర్ పాషా ఖాద్రీని అభినందించారు.కింగ్ షోటోకాన్ ఫౌండర్ జహంగీర్ పాషా ఖాద్రీ మాట్లాడుతూ జాతీయస్థాయి కరాటే పోటీల్లో 16 ఏళ్ల పైబడి విభాగంలో కటా బ్రౌన్, బ్లాక్ బెల్టు లో మహ్మద్ హుజేఫా షరీఫ్ గ్రౌండ్ చాంపియన్షిప్, బంగారు పతకం. 17 ఏళ్ల విభాగంలో హఫ్సా బేగం (మోమిన్ వాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల) కలర్ బెల్టు కటాలో గ్రాండ్ చాంపియన్, బంగారు పతకం,కలర్ కటా లో ఆయేషా బేగం (మోమిన్ వాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల)బంగారు పతకం,13 ఏళ్ల విభాగంలో ఖిజ్రబేగం(ఆల్ నురు స్కూల్) కలర్ బెల్టు కటాలో బంగారు పతకం సాధించి నట్లు తెలిపారు. కార్యక్రమంలో కింగ్ షోటోకాన్ కరాటే వైస్ చైర్మన్ చెన్న వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యా నిధికి ఒకరోజు వేతనం అందజేత

మహబూబ్ నగర్ : మహబూబ్ నగర్ విద్యా నిధి కి ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల, మహబూబ్ నగర్ అధ్యాపకులు, సిబ్బంది (26) తమ ఒకరోజు వేతనం 57047.00 రూపాయల చెక్కును మంగళవారం ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ ను కలెక్టర్ కార్యాలయంలో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా విద్యా నిధికి ఒకరోజు తమ వేతనాన్ని ఇచ్చిన ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల సిబ్బందిని ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు.కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ భగవంతచారి ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు బెజ్జుగం రాఘవేంధర్, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రెండు బైకులు ఢీ: ముగ్గురికి గాయాలు

మిడ్జిల్ : రెండు బైకులు ఢీకొని ముగ్గురికి తీవ్ర గాయాలైన సంఘటన జడ్చర్ల కల్వకుర్తి ప్రధాన రహదారిపై మంగళవారం మధ్యాహ్నం మిడ్జిల్ చోటు చేసుకున్నది. ఎస్సై శివ నాగేశ్వర్ నాయుడు తెలిపిన వివరాల ప్రకారం కల్వకుర్తి నుంచి మిడ్జిల్ కు రెండు బైకులపై వస్తుండగా మధ్యాహ్న సమ యంలో మండల కేంద్రంలోని రాజధాని హెూటల్ ఎదురుగా రెండు బైకులు ఢీ కొన డంతో ఒకే వైపు వెల్తున్న రెండు బైక్ లు ఒకదానిని ఒకటి ఢీకొనగా ముందు బైక్ పై ఉన్న వ్యక్తి శంకర్ జడ్చర్ల నివాసి, వెనుకనడి రెండో బైక్ పై వస్తున్న బండారి శ్రీను కుటుంబం రంగారెడ్డి జిల్లా చౌదర్పల్లి గ్రామానికి చెందిన వ్యక్తులుగా గుర్తించినట్లు ఆయన తెలిపారు. ముగ్గురికి తీవ్ర గాయాలు కావడంతో 108 వాహనంలో జడ్చర్ల ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శివ నాగేశ్వర్ నాయుడు తెలిపారు.

రైతులకు ఇబ్బంది కలిగిస్తే కఠిన చర్యలు : ఏవో

మహమ్మదాబాద్ : రైతులకు ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం ఏవో నరేందర్ సూచించారు. మంగళవారం మహమ్మదాబాద్ మండల కేంద్రంలోని,నంచర్లగేట్ ల లో పాలు ఫర్టిలైజర్ షాపులు ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈసందర్భంగా స్టాకు,రికార్డులను పరిశీలించారు. రైతులకు విక్రయిస్తున రసీదులను పరిశీలించారు.రైతుల కోరిన విధంగా అడిగిన వాటికి సంబంధించిన ఎరువులు సరఫరా చేయాలని తెలిపారు... రైతులు రసాయన ఎరువులు వాడుకోవాలని అన్నారు.

అర్హులైనపేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు

నవాబ్ పేట : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాలను అమలులో భాగంగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరుకు పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు దరఖాస్తు చేసుకున్న లబ్దిదారుల ఇండ్లను స్థలాలను మరోసారి పరిశీలించిన తర్వాత లబ్ధి దారులను గుర్తించి ఎంపిక చేస్తామని వారు అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ కమిటీలు చొరవ చూపాలని రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా అమలు చేయబోయే నాలుగు సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేసే విధంగా చర్యలు తీసుకునేందుకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గ్రామ లబ్దిదారులు పాల్గొన్నారు.

బాధితుడికి సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

నవతెలంగాణ -నవాబ్ పేట..

కొండాపూర్ గ్రామానికి చెందిన రంగారెడ్డి గత కొన్ని రోజులు క్రితం అనారోగ్యంతో బాధపడుతూ వైద్యుల ఖర్చులను భారమై తన పేద కుటుంబం కావడంతో ప్రభుత్వ సహాయం కోసం సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకున్నారు.వెంటనే రూ.60వేల సీఎంఆర్ఎఫ్ ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మంజూరు చేశారు. ఆ చెక్కును గ్రామ కాంగ్రెస్ నాయకుల ద్వారా బాధితుడికి అందజేశారు.రాష్ట్ర ప్రభుత్వానికి జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డికి,మాజీ డీసీసీ అధికార ప్రతినిధి జనంపల్లి దుష్యంత్ రెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పురుషోత్తం రెడ్డి మాదవులు విజయ్ రాజు కేశవులు మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులకు జీవో ప్రకారంగా వేతనాలు ఇవ్వాలి : సీఐటీయూ

నవ తెలంగాణ -మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

మున్సిపాలిటీ కార్మికులకు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ జీవో నెంబర్ 60 ప్రకారంగా కేటగిరీల వారీగా వేతనాలు చెల్లించాలని సీఐటీయూ రాష్ట్ర నాయకులు కిల్లె గోపాల్, జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎర్ర నరసింహులు ,జిల్లా అధ్యక్షులు ఆకుల వెంకటేష్ అన్నారు. సోమవారం రోజు మున్సిపల్ కార్మికుల జనరల్ బాడీ సమావేశం హరితహారం దగ్గర నిర్వహించారు. ఈసందర్భంగా వారు ప్రసంగిస్తూ దేవరకద్ర గ్రామపంచాయతీ నుండి మున్సిపాలిటీగా ఏర్పడిందని, ఇందులో పనిచేసే కార్మికులందరికీ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ జీవో నెంబర్ 60 ప్రకారంగా కేటగిరీల వారీగా వేతనాలు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీలో పనిచేసిన వారందరికీ అప్గ్రేడ్ చేసి వారికి వేతనాలు చెల్లించాలని, కొందరు గత 30 సంవత్సరాలుగా పనిచేసే చనిపోయిన ఆంజనేయులు, సత్యనారాయణ భార్యలకు పోస్టింగులు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఏకగ్రీవంగా గౌరవాధ్యక్షులుగా వేణుగోపాల్ ,సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు, అధ్యక్షులుగా రాము, కార్యదర్శిగా నరహరి, సురేష్, రాజు, అనిత, యేసు, మహేశ్వరి, చిరంజీవి, హనుమంతు, బాలు, ఉషమ్మ ఎన్నికయ్యారు.

రహస్య బేటీ చుట్టూ అనిరుధ్‌రెడ్డి ఫోకస్

- ఎమ్మెల్యేల చూపు జడ్చర్ల వైపు
- ఎన్నికలకు ముందు తర్వాత మీడియాను ఆకర్శిస్తున్న అనిరుధ్ రెడ్డి



నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

తెలంగాణలోనే హాట్‌టాపిక్ మారిన జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి సోషల్‌మీడియాలో వివాదాలకు కేంద్ర బిందువు అయ్యారు. జడ్చర్ల ఎమ్మెల్యే ఏది మాట్లాడినా..రాజకీయ పార్టీలలో చర్చకు దారి తీస్తోంది.10 మంది ఎమ్మెల్యేలు బేటీ అయ్యి రాష్ట్ర ప్రభుత్వంపై అసహనం వ్యక్తం చేసినట్లు వార్తలు వచ్చాయి. నాయకులు, అధికారులు, ప్రజా సంఘాల వారు ఎవరైనా కొందరు ప్రత్యేక పరిస్థితుల్లో సమావేశం కావడం తప్పెలా అవుతుందని సమావేశం తర్వాత వివరణ ఇచ్చుకున్నారు.ఆసమావేశంలో ఓ కీలకమైన మంత్రి సహకరించడం లేదని అధికారిక పనులు చేయడంలో అడ్డు తగులుతున్నారనే విమర్శ లొచ్చాయి.కాంగ్రెస్ ఇంచార్జీ దీప్‌దాస్ మున్సీనియ కలిసి అన్ని వివరాలు ఇస్తామని కూడా ప్రకటన చేశారు. దీంతో ప్రభుత్వంపై కొంత మంది ఎమ్మెల్యేలు అసహనంతో ఉన్నారన్న చర్చ ఊపందు కున్నది.జడ్చర్ల సీలింగ్ భూములు, భూదాన్ భూములు ధరణిని అడ్డంగా పెట్టుకొని గత పాల కులు అక్రమ మార్గంలో పట్టాలు చేయించు కున్నారని వాటిపై ప్రభుత్వం వెంటనే వాచారణ చేసి దోషులను శిక్షించాలని ఆయన కోరారు.ఆతర్వాత సీఎం రేవంత్‌రెడ్డి మేము పిల్లల్ల లాంటి వాళ్లమని సీఎంపై తన భక్తిని చాటు కున్నారు. తిరుమల తిరుపతి దేవాస్థానంలో తెలం గాణ ప్రజా ప్రతినిధులకు ప్రాధాన్యత ఇవ్వడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలోని యాదాద్రి, బద్రాచలం వంటి దేవాల యాలలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన నాయ కులకు అన్ని రకాల సౌకర్యాలు ఇస్తుంటే తిరుపతిలో మాత్రం తెలంగాణ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆయన విమర్శలు చేశారు.పక్క రాష్ట్రం వారు తెలంగాణలోకి రావద్దని ఓ తీర్మానం చేస్తే...వారికి బాదేంటో తెలుస్తోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇక అనిరుధ్‌రెడ్డి ఇంట్లో వెండితో తయారు చేసిన సోఫాలు, మంచాలు సోషల్ మీడియాలో దర్శనమిస్తున్నాయి. ఇసుక మాఫియా అరబిందో ఫార్మ కంపెనీతో పాటు అనేక అంశాలపై ఆయన పత్రికలకు ఎక్కారు. అరబిందో కంపెనీకి వచ్చే నీటి సరఫరాను సైతం ఆయన నిలిపేశారనే వార్తలు వచ్చాయి. ఏది ఏమైనా అనిరుధ్‌రెడ్డి నోట ఏ మాట వచ్చినా... తూటా మాదిరిగా పేలుతుంది. ఉమ్మడి జిల్లాలోని 14 మంది ఎమ్మెల్యేలో అనిరుధ్‌రెడ్డి మీడియాకు ప్రతి రోజు హాట్ టాపిక్ మారుతున్నారు.

తాగు, సాగునీరు, విద్యుత్ సరఫరాను నిరంతరం పర్యవేక్షించాలి

- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ శాంతి కుమారి

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

జిల్లాలలో ఎక్కడ కూడా తాగునీరు, సాగునీరు, విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా నిరం తరం పర్యవేక్షణ జరపాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతికుమారి సూచించారు. ఎక్కడైనా సమస్య ఉత్పన్నమైతే, సత్వరమే పరిష్కరించాలని అన్నారు. మంగళవారం హైదరాబాద్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి వేసవిలో తాగునీటి సరఫరా ప్రణాళిక, రబీ పంటలకు సాగు జలాలు, సేద్యపు రంగంతో పాటు గృహ, పారిశ్రామిక రంగాలకు నిరంతర విద్యుత్ సరఫరా, రైతు భరోసా, రేషన్ కార్డుల దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ తదితర



అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సము దాయం నుంచి కలెక్టర్ విజయేందిర బోయి,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, ఇతర అధికారులు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి శాంతికుమారి మాట్లాడుతూ, వేసవికాలం సమీపిస్తున్న దృష్ట్యా తాగునీటి సరఫరాను అనునిత్యం నిశితంగా పర్య వేక్షించాలని, ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికా బద్ధంగా వ్యవహరిం చాలన్నారు. జలాశయాలలో నీటి నిల్వలు అందు బాటులో ఉన్నందున వేసవిలో నీటి ఎద్దడి నెలకొన కుండా, లీకేజీలకు తావు లేకుండా మంచినీటి సరఫరా వ్యవస్థను పటిష్టపర్చాలని సూచించారు. తాగునీటి సరఫరాకు సంబంధించిన సమస్యల పరిష్కారానికై కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని అన్నారు. క్షేత్ర స్థాయిలో ఏర్పడే ఇబ్బందులను పరిష్కరించేందుకు అవసం మైన బృందాలను ఏర్పాటు చేయాలని, తాగునీటి సరఫరాకు సంబంధించి క్షేత్రస్థాయి నుంచి క్రమం తప్పకుండా సమాచారం సేకరించాలని కలెక్టర్లకు సూచించారు.

జడ్చర్ల లో'నక్ష పైలట్ ప్రాజెక్టు ప్రారంభం



నవతెలంగాణ- జడ్చర్ల

బి.అర్.అర్.డిగ్రీ కళాశాల ఆవరణలో జడ్చర్ల లోనక్ష పైలట్ ప్రాజెక్టు లాంఛనంగా ప్రారంభించిన జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ,ఇళ్ళు భవనాలు, ఇతర నిర్మాణాల పూర్తి వివరాలన్నీ జియో స్పేషియల్ సాంకేతికతతో సేకరణ పట్టణాల్లో రెవెన్యూ రికార్డులను ఆధునీకరించి పక్కాగా నిర్వహించేందుకు ఇళ్ల, స్థలాల వివాదాలకు చెక్ పెట్టేందుకు నక్ష కార్యక్రమం ఉపయోగకరంగా ఉంటుందని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. మంగళవారం జడ్చర్ల పట్టణంలో బిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణ లో నేషనల్ జియో స్పేషియల్ నాలెడ్జ్ బేస్డ్ ల్యాండ్ సర్వే ఆఫ్ అర్బన్ హ్యాబిటేషన్స్ (నక్ష)' కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో డిజిటల్ ఇండియా ల్యాండ్ రికార్డ్స్ మాడర్నైజేషన్ ప్రోగ్రాం (డిఐఎల్ఆర్ఎంపీ)లో భాగంగా 'నేషనల్ జియో స్పేషియల్ నాలెడ్జ్ బేస్డ్ ల్యాండ్ సర్వే ఆఫ్ అర్బన్ హ్యాబిటేషన్స్ (నక్ష)' కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.సర్వే ఆఫ్ ఇండియా,రాష్ట్ర రెవెన్యూ పురపాలక శాఖల ద్వారా ఈ సర్వే నిర్వహించనున్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా రెండు లక్షల వరకు జనాభా ఉన్న 152 మున్సిపాలిటీల్లో పైలట్ ప్రాజెక్టు గా మంగళవారం ప్రారంభం చేస్తున్నట్లు తెలిపారు.ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో కొడంగల్,జడ్చర్ల పట్టణాలను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ పట్టణాల్లో ఏడాదిపాటు పైలట్ ప్రాజెక్టును అమలు చేసిన తర్వాత వచ్చే ఫలితాల ఆధారంగా మార్పు, చేర్పులు చేస్తారు. ఆనంతరం దశల వారీగా మిగతా పట్టణాల్లో అమలు చేయనున్నట్లు తెలిపారు. లైడార్ సర్వే మాదిరిగా ఇది ఉంటుందన్నారు. పైలట్ ప్రాజెక్టు కింద రాష్ట్రంలో ఎంపిక చేసిన మున్సిపాలిటీల్లో ఏడాదిపాటు పూర్తి స్థాయిలో ఈ సర్వే నిర్వహిస్తారని తెలిపారు మున్సిపాలిటిలోని ప్రతి ఇంటిని,ఖాళీ స్థలాలను,నీటి వనరులు ఏరియల్ సర్వేక్షేత్ర సర్వే నిర్వహించడం జరుగుతుందని అన్నారు. త్రీడీ కెమెరాలతో మ్యాపింగ్ చేస్తారని, ఇందుకోసం మూడు రకాల కెమెరాలను ఉపయోగిస్తారని వెల్లడించారు.సర్వే చేసిన తర్వాత అభ్యంతరాలు స్వీకరించి నక్ష వెబ్ సైట్ లో నమోదు చేయడం జరుగుతుందని అన్నారు.ప్రజలు నక్ష సర్వే కార్యక్రమం లో పాలు పంచుకొని సహకరించ గలరని విజ్ఞప్తి చేశారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు మాట్లాడుతూ ఆస్తుల పై గొడవలు ఎక్కువగా ఉంటాయని,నక్ష సర్వే తో వీటికి పరిష్కారం లభిస్తుందని అన్నారు. ఇంటి యజమాని పేరు, ఆస్తి పన్ను వివరాలు, ఆస్తి విస్తీర్ణం, సర్వే నంబర్, అనుమతి తీసుకున్న నంబర్, ప్లాన్, నల్లా కనెక్షన్.. అలా సమస్త వివరాలతో సర్వే పూర్తి చేయడం జరుగుతుందని,సర్వే పూర్తి అయిన తర్వాత కార్డు రూపం లో వివరాలు అందించడం జరుగుతుందన్నారుస్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ మాట్లాడుతూఈ సర్వే పూర్తయితే.. ఆస్తిపన్ను మదింపు పారదర్శకంగా జరుగుతుందని, స్థానిక సంస్థల ఆదాయాన్ని పెంచుకోవడానికి వీలవుతుందని వివరించారు. ఆయా ప్రాంతాల్లో పరిస్థితిని బట్టి అభివృద్ధి పనులు, మౌలిక వసతుల కల్పన, డ్రైనేజీ, తాగునీటి సరఫరా, భవిష్యత్తులో జీఐఎస్ మాస్టర్ ప్లాన్ల రూపకల్పన సులభతరం అవుతుందని అన్నారు.కార్యక్రమం లో డిజిటల్ స్క్రీన్ ద్వారా నక్ష కార్యక్రమాన్ని అవగాహన కలిగించారు.మధ్యప్రదేశ్‌రాష్ట్రంలో రైసెన్లోకేంద్రగ్రామీణాభివృద్ధి, వ్యవసాయ రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్,మధ్య ప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ లు పాల్గొన్న నక్ష ప్రారంభ కార్యక్రమాన్ని లైవ్ లో స్క్రీన్ ద్వారా వీక్షించారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్ప లత,వైస్ చైర్ పర్సన్ పాలాది సారిక,డి టిసిపి అదనపు డైరెక్టర్ రమేష్,సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏ.డి.కిషన్‌రావు,మున్సిపల్ కమిషనర్ లక్ష్మా రెడ్డి,తహసిల్దార్ నర్సింగ రావు,కౌన్సిలర్ లు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నాం : ఎమ్మెల్యే

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నాం అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహబూబ్ నగర్ నియోజకవర్గానికి చెందిన 128 మందికి సియం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. వీటి విలువ 48 లక్షల రూపాయలు అని ఆయన చెప్పారు. అనంతరం ఆయన మాట్లా డుతూ పేద ప్రజలకు కార్పోరేట్ స్థాయి వైద్యం అందించే ఉద్దేశంతో ప్రైవేటు ఆసుపత్రులలో వైద్యం చేసుకొన్న వారికి సిఎం రిలీఫ్ ఫండ్ ను



అందిస్తున్నామన్నారు. అలాగే 5 లక్షలుగా ఉన్న రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాన్ని పది లక్షలకు పెంచడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. రైతులకు ఏక కాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేశామన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్ లో ఉచిత ప్రయాణం కల్పించామని, రెండు వందల యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ తో పాటుగా రైతులకు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, 500 రూపాయలకే సిలిండర్ అందించే ఎన్నో పథకాలు అమలు చేస్తున్నామని ఆయన గుర్తు చేశారు.కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నాయకులు హన్వాడ మండల కాంగ్రెస్ అధ్యక్షులు వి.మహేందర్,అజ్మత్ అలి, కాంగ్రెస్ నాయకులు సాయి బాబా, రాములు యాదవ్, మాజీ కౌన్సిలర్లు ఖాజా పాషా, ప్రశాంత్, రాషెద్ , అంజద్, నాయ కులు బండి మల్లేష్,లీడర్‌రఘు, అష్వాక్, మోయిజ్ ,డీలర్ రఘు, పోతన్ పల్లి మోహన్‌రెడ్డి, చర్ల శ్రీనివాసులు, పాల్గొన్నారు.

రీ సర్వే పకడ్బందీగా జరపాల్సిందే..

బీసీ సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు సంగెం సూర్యారావు



నవ తెలంగాణ -మహబూబ్ నగర్

బీసీ కుల గణన రీ సర్వే పకడ్బందీగా జరపాలని, గతంలో మాదిరిగా అసంపూర్తిగా చేసి తప్పుడు బీసీ లెక్కలు చూపెడితే ప్రభుత్వానికి పుట్టగతులు లేకుండా చేస్తామని బీసీ సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు సంగెం సూర్యారావు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.. మంగళవారం జిల్లా కేంద్రంలో బీసీ కుల గణన నివేదికపై జరిగిన రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు .1931మరియు 2025 కు ఎంతో ప్రాముఖ్యత సంవత్సరం అని గతంలో 1931 బ్రిటిష్ ప్రభుత్వం జరిపిన కులగల చివరిదిగాక ఇప్పుడు మళ్ళీ 2025 లో చేసిన కుల గణన చరిత్రలో నిలిచి పోయే సంవత్సరమన్నారు. .ఈ సమగ్ర కులగణన బీసీలను తక్కువ చేసి చూపించడం అగ్రవర్ణాలను ఎక్కువ చేసి చూపించడంలో ఆంతర్యం ఏమిటో బీసీ సమాజానికి సమాధానం చెప్పాలన్నారు..బీహార్ రాష్ట్రంలో కులగణన చేస్తే 26 సార్లు అక్కడ ముఖ్యమంత్రి సమీక్ష సమావేశాలు నిర్వహిస్తే మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక్క రోజు కూడా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన పాపాన పోలేదంటేనే ఆయన బీసీలపై ఎంత వ్యతిరేకంగా ఉన్నాడో అర్థమవుతుందన్నారు..ఈ కార్యక్రమంలో బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ సాగర్ బీసీ నాయకుడు బాబు గౌడ్, బీసీ సమాజ్ నల్గొండ ఉమ్మడి జిల్లా కన్వీనర్ చంద్రశేఖర్, వనపర్తి ఐక్యవేదిక కన్వీనర్ సతీష్ యాదవ్, బీసీ సమాజ్ రిటైర్డ్ ఎంప్లాయిస్ విభాగం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు, బీసీ సమాజ్ రైతు విభాగం రాష్ట్ర కన్వీనర్ పాండురంగ యాదవ్, పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సారంగి లక్ష్మీకాంత్, కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షుడు బుగ్గన్న, నాయి బ్రాహ్మణ సంఘ పట్టణ అధ్యక్షుడు అశ్విని సత్యం, మాజీ సర్పంచులు వెంకటనారాయణ ,శ్రీనివాస్ గౌడ్, బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా కో కన్వీనర్ సత్యనారాయణ సాగర్, బీసీ సమాజ్ మహబూబ్ నగర్ నియోజకవర్గ కన్వీనర్ దుర్గేష్, బీసీ సమాజ్ దేవరకద్ర నియోజకవర్గ కన్వీనర్ బి.శేఖర్, పాలమూరు యూనివర్సిటీ బీసీ విద్యార్థి విభాగం నాయకుడు తాయప్ప తో పాటు పాలమూరు పట్టణ రజక సంఘ, నాయి బ్రాహ్మణ సంఘ నాయకులతో పాటు జడ్చర్ల, దేవరకద్ర, మక్తల్, కొడంగల్, వనపర్తి, నాగర్ కర్నూల్ నియోజకవర్గానికి చెందిన బీసీ నాయకులు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ సీపీఐ(ఎం) నిరసన

నవతెలంగాణ -జడ్చర్ల



జడ్చర్ల కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పొరేట్ సంస్థలకు వ్యక్తులకు అనుకూలమైన బడ్జెట్, శ్రామిక వర్గాలకు వ్యవసాయ కూలీలకు రైతులకు నష్టం కలిగించే బడ్జెట్ అంటూ జడ్చర్ల మండల కేంద్రంలో గల నేతాజీ చౌరస్తా ప్రాంగణంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ప్లకార్డులతో నిరసన చేశారు.ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా నాయకులు పి జగన్ మాట్లాడుతూ 2025 2026 సంవత్సరానికి సంబంధించి వార్షిక బడ్జెట్ 50 లక్షల 65 వేల కోట్ల బడ్జెట్ శ్రామిక వర్గాలకు, రైతులకు వ్యవసాయ కూలీలకు, దళిత గిరిజన మైనార్టీ వెనకబడిన తరగతులకు తీవ్ర అన్యాయం చేసిందన్నారు. అదేవిధంగా ఉపాధి హామీ పథకానికి గత బడ్జెట్ కన్నా 30 కోట్లు తగ్గించి 86 వేల కోట్లు ఇవ్వడం అంటే కూలీలను మోసం చేయడమేనని అన్నారు 3 కోట్ల జనాభా ఉన్న ముస్లింలకు మూడున్నర వేల కోట్ల బడ్జెట్ కేటాయించారని తెలిపారు.నిరసన కార్యక్రమంలో నాయకులు సంధ్యారాణి, పి సాయిలు, అరుణమ్మ, శ్యాంసుందర్, కర్ణాకర్, ప్రసాద్, నిరంజన్ పాల్గొన్నారు.

కార్మికుల హక్కుల కోసం ఐఎన్టీయూసీ నిరంతర పోరాటం

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

కార్మికుల హక్కుల కోసం ఐఎన్టీ యూసీ నిరంతరం పోరాటం చేస్తుందని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు రాములు యాదవ్ అన్నారు. జిల్లా కేంద్రం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో మంగళవారం జాతీయ ఐఎన్టీ యూసీ అధ్యక్షులు, మాజీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ సంజీవరెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రాములుయాదవ్ తదితరులు కేక్ కట్ చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో రాములు యాదవ్ మాట్లాడుతూ నిరంతరం కార్మికుల సంక్షేమం కోసం పనిచేసే నాయ కుడు సంజీవరెడ్డి అని అన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బుద్ధారం సుధాకర్ రెడ్డి, లక్ష్మణ్, ఆయా కార్మిక విభాగాల ఐఎన్టీయూసీ నాయకులు డి.శ్రీనివాసులు, రాములు,మహేష్ కుమార్‌గోపాల్, వినయ్‌కుమార్, ఖాదర్,రాజు, ఆంజనేయులు, మైబూబ్,నాగరాజు, శ్రీనివాసులు, రాజశేఖర్, రామ్ నాయర్, కురుమయ్య, రామానాయుడు, ఓంకార్. కర్ణ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి ఉపాధ్యాయులు కృషి చేయాలి: టీపీయూఎస్

నవ తెలంగాణ మిడ్జిల్

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులందరూ కృషి చేయాలని ప్రభుత్వ పాఠశాలలో కాపాడుకోవాల్సిన బాధ్యత టీపీయూఎస్ ఉపాధ్యాయ సంఘంపై బాధ్యత ఉందని టీపీయూఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాబు నాయుడు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఎమ్మార్సీ భవనంలో ఏర్పాటుచేసిన ఉపాధ్యాయుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులందరికీ అర్థమయ్యే రీతిలో విద్యను అందించాలని ఉపాధ్యాయులను కోరారు.

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మండల కమిటీ ఎన్నిక

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మండల అధ్యక్షులుగామండల అధ్యక్షులు రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్ రెడ్డి, కోశాధికారిగా శివప్రసాద్ నీ ఏకగ్రీవం ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎం సరస్వతి, మోహన్, మొహన్ రెడ్డి, కృష్ణకుమార్, కరుణాకర్, మండల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

గాయత్రి కాలనీలో రోడ్డు సౌకర్యం కొరకు గ్రావెల్ రోడ్డు.

- జేకె ట్రస్ట్ చైర్మన్ నర్సింహ చారి

నవతెలంగాణ -నవాబ్ పేట

నవాబుపేట మండల కేంద్రంలో ఎస్ ఎస్ గాయత్రి కాలనీ వాసుల కోరిక మేరకు నవాబుపేట డెవలప్మెంట్ కమిటీ పర్యవేక్షణలో భాగంగా జేకే ట్రస్ట్ చైర్మన్ నర్సింహ చారి ఆధ్వర్యంలో గుంతలుగా ఉన్న రోడ్డు మార్గంలో మొరం పోసి (గ్రావెల్) రోడ్డుకు మరమ్మతులు చేయించి వాహనాలు సీదాగా పోవడానికి గ్రావెల్ రోడ్డు వేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రములో ఏ కాలనీలలో అసౌకర్యాలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ డైరెక్టర్ నవాబుపేట మండల వ్యాపార సంఘం అధ్యక్షులు సుధాకర్ చారి,నవాబుపేట డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ పుట్టి ఆంజనేయులు, నవాబుపేట డెవలప్మెంట్ కమిటీ వైస్ చైర్మన్ టంకర నిరంజన్, డెవలప్మెంట్ కమిటీ డైరెక్టర్ పుట్టి మహేష్,ఆఫీసు ఇంచార్జ్ నాగలింగం, నరేష్ ,గిరి అంజమ్మ పాల్గొన్నారు.

రాజాపూర్ లోని ఓ పామ్ హౌస్ లో ముగ్గురు రోహింగ్యాల అరెస్ట్

-వివరాలు వెల్లడించిన డిఎస్పీ వెంకటేశ్వర్లు..



నవతెలంగాణ- బాలానగర్

ఓ పామ్ హౌస్ లో ముగ్గురు రోహింగ్యాల అరెస్ట్ చేసిన ఘటన రాజాపూర్ లోని మంగళవారం చోటుచేసుకున్నది. డిఎస్పీ వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం నమ్మదగిన సమాచారం మేరకు రాజాపూర్ ఎస్ఐ తన సిబ్బందితోపాటు నర్సింగ్ తాండ, రాజాపూర్ మండలంలో ఫాంహౌస్ కు వెళ్ళగా అక్కడ అక్రమంగా దేశంలో చొరబడిన మయన్మార్ దేశానికి చెందిన రోహింగ్య ఇద్దరు మగ వ్యక్తులు, ఒక ఆడ మనిషి ఫాంహౌస్ లో లేబర్ పనులు చేస్తూ కనిపించారన్నారు. వారి దగ్గర నుంచి ఇండియన్ నకిలీ పాస్‌పోర్టుని మరియు బంగ్లాదేశ్ కు చెందిన గుర్తింపు కార్డుని స్వాధీన పర్చుకొని ముగ్గురిని అరెస్టు చేశామన్నారు.2012 సంవత్సరంలో A-1 ఇండియాలోకి అక్రమంగా చొరబడి, హైదరాబాద్ లోని బాలాపూర్ లో నివసించేవాడు. ఇతను ఇండియాకు సంబంధించిన నకిలీ పాస్‌పోర్టుని ,వీసా ను Agent ల ద్వారా తయారు చేసుకొని, సౌదీ అరేబియాకు వెళ్ళి అక్కడ టైలరింగ్ పనులు చేసి తిరిగి 2022లో హైదరాబాద్‌కు వచ్చారన్నారు. మరలా దుబాయికి వీసా తీసుకొని అక్టోబర్ 2022 లో ఒక నెల దుబాయికి వెళ్ళి తిరిగి వచ్చి, బాలాపూర్ లో ఉన్న రోహింగ్య అమ్మాయి రిజ్వానాను పెళ్లి చేసుకొని బంగ్లాదేశ్ కు త్రిపుర బోర్డర్ ద్వారా Agent e సహాయంతో బంగ్లాదేశ్ కు బజారుకు వెళ్ళి అక్కడే ఒక సంవత్సరం పాటు ఉండి మరలా 2024 మార్చ్ నెలలో అదే ప్రాంతంలో ఉండే AP, A3 (ఇద్దరు భార్యభర్త) లకు ఇండియాలో ఎక్కువ డబ్బులను సంపాదించవచ్చని, వారితో ఎక్కువ మొత్తంలో డబ్బులు తీసుకొని, వారిని ధర్మానగర్, త్రిపుర బార్డర్ ద్వారా అక్రమంగా రాత్రి సమయంలో వారిని మరియు అతను అతని భార్య (రెండు జంటలు) ఇండియాలోకి చొరబడ్డారని తెలిపారు.ఉదయానికి అగర్తలా చేరుకొని, ట్రైన్ ద్వారా సికింద్రాబాదుకు రావడం జరిగింది. పోలీసు వారి నుంచి తప్పించుకోవడానికి, హైదరాబాద్ కు చెందిన అయూబ్ యొక్క ఫాంహౌస్ నర్సింగ్ తొండ వద్ద పనికి చేరడం జరిగింది, గత 8 నెలల నుంచి ఈ నల్గురు అదే ఫాంహౌస్ లో ఉన్నారు. దాదాపు 10 రోజుల క్రితం అతని భార్యని బంగ్లాదేశ్ కి పంపించారన్నారు. ఈ కేసుని శ్రీ వెంకటేశ్వర్లు, మహబూబ్ నగర్ పర్యవేక్షణలో టి. నాగార్జున గౌడ్, రూరల్, జడ్చర్ల, .శివానందం, , రాజాపూర్ సిబ్బంది ఛేదించారు.. వీరిని ఎస్పీ అభినందించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వనపర్తి
2
బుధవారం | ఫిబ్రవరి 19, 2025 | www.navatelangana.com

కంటి స్క్రీనింగ్ క్యాంపును ఇమ్యునైజేషన్ అధికారి సందర్శన

నవతెలంగాణ వనపర్తి రూరల్



మంగళవారం నాడు వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, పెబ్బేర్, ఆత్మకూర్ లో లో కంటి స్క్రీనింగ్ క్యాంపును జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ పరిమళ సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. ఆర్‌బిఎస్ కే ప్రోగ్రాంలో భాగంగా మొత్తం ఆరు బృందాలు ఆగస్టు నెల నుంచి జనవరి నెల వరకు అన్ని జిల్లాలోని రెసిడెన్షియల్ స్కూల్స్, కళాశాలలలో మొత్తం 39 వేల మంది విద్యార్థులకు స్క్రీనింగ్ చేయడం జరిగిందని, మొదటి మరియు రెండు దశలలో భాగంగా 2050 రిఫ్రాక్టివ్ ఎర్రర్స్ ఉన్నట్లుగా గుర్తించడం జరిగిందన్నారు. మంగళవారం కంటి పరీక్షలను స్క్రీనింగ్ చేయబడిందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమ ఫిబ్రవరి 17 నుంచి మార్చి ఒకటో తేదీ వరకు కొనసాగుతుందన్నారు.

20 న చలో హైదరాబాద్

- వాల్ పోస్టర్ల ఆవిష్కరణ!

నవతెలంగాణ -పెబ్బేరు



హామీల హాములుకై ఈనెల 20న చేపట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు వెంకటేష్, జమ్మిచేడు కార్తీక్ లు అన్నారు. మంగళవారం పెబ్బేరు బజారు హమాలీ కార్యాలయంలో పోస్టరును విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు, 420 హామీలు ఎన్నికల ముందు అధికారంలోకి రాగానే వంద రోజులలో అమలు చేస్తామని ప్రకటించింది వాటిని తక్షణమే హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ హామీల అమలు కొరకు సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 20వ తేదీన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని, కార్యక్రమానికి ప్రజలు పెద్ద ఎత్తున హాజరు కావాలని తెలిపారు.కార్యక్రమంలో నాయకులు ముని, లక్ష్మణ్, తిరుమలేష్, వెంకటన్న, రమేష్, మునెప్ప,శ్రీను నర్సింలు సవరణ రమేష భీమేష్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మండల తుది ఓటరు జాబితా విడుదల:ఎంపీడీవో

నవతెలంగాణ- ఆత్మకూరు



ఆత్మకూరు మండల పరిధిలోని త్వరలో జరగబోయే జెడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికలకు సంబంధించి మొత్తం 13 గ్రామాల పంచాయతీలకు సంబంధించి ప్రతి ఓటర్ జాబితా విడుదల చేసినట్లు ఆత్మకూరు మండల అభివృద్ధి అధికారి శ్రీపాద తెలిపారు.మండలానికి 1జెడ్పీటీసీ 7 ఎంపీటీసీలు ఉన్నటువంటి తెలిపారు. మొత్తం 118 వార్డులకు గాను 32 పోలింగ్ కేంద్రాలు, మొత్తం ఓటర్లు 19,941 ఉన్నట్లు ఆయన తెలిపారు.

పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

నవతెలంగాణ- పెబ్బేరు



వాళ్లంతా ఒకే చోట కలిసి చదువుకున్నారు 50 సంవత్సరాల తర్వాత కలుసుకోవడం వారికి మధురానుభూతి ఇచ్చింది. పెబ్బేరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1973-74 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం పెబ్బేరు లోని వల్లపు రెడ్డి రామ్ రెడ్డి ఫంక్షన్ హాల్లో మంగళవారం ఘనంగా జరిగింది. వారు పదవ తరగతి పూర్తి చేసుకుని 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకుని ఒకరిని ఒకరు కలుసుకొని ఆప్యాయంగా పలకరించుకున్నారు. మొత్తం పాఠశాలలో 48 మంది పదవ తరగతిలో కలిసి చదువుకోగా ఆత్మీయ సమ్మేళనానికి 22 మంది హాజరయ్యారు. వారు చదువుకున్న రోజుల్లోని జ్ఞాపకాలను నెమరు వేసుకొని ఆప్యాయంగా మాట్లాడుకున్నారు. వారంతా వివిధ హెూదాల్లో ఉండి మనవళ్లు మనవరాళ్లతో సంతోషంగా జీవనం సాగిస్తున్నారు. కొంతమంది కాలం అయినప్పటికీ, దాదాపు 22 మంది ఆత్మీయ సమ్మేళనం లో పాల్గొని అప్పటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. 50 సంవత్సరాలు తర్వాత కలుసుకోవడం చాలా సంతోషంగా ఉంది అన్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో రామేశ్వర్ రెడ్డి, రాములు, కేశవరెడ్డి, దామోదర్ రెడ్డి, నారాయణ రెడ్డి, రామన్ గౌడ్, పరమేశ్వర్, గౌని లావణ్య రెడ్డి, విజయ, భాగ్యమ్మ మన్మధ పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ బలోపేతం కోసం కృషి

నవతెలంగాణ -మదనాపురం



తెలంగాణ రాష్ట్రంలో యూత్ కాంగ్రెస్ బలోపేతం కోసం కృషి చేస్తామని ఐవైసీ యూత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూమిరెడ్డి శ్రీకృష్ణవర్ధన్ రెడ్డి తెలిపారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరంలో నిర్వహిస్తున్న యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ట్రైనింగ్ క్యాంపుకు మంగళవారం ముఖ్యఅతిథిగా హాజరైన ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి,ఇండియన్ యూత్ కాంగ్రెస్ ఇంచార్జ్ కృష్ణఅల్లును వనపర్తి జిల్లా,దేవరకద్ర నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ సభ్యులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కృష్ణఅల్లును శాలువాలతో ఘనంగా సత్కరించి,ఉమ్మడి జిల్లాలో పని చేస్తున్న యూత్ కాంగ్రెస్ వివరాలను తెలిపారు. కార్యక్రమంలో వనపర్తి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, దేవరకద్ర నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు లక్ష్మీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

నవతెలంగాణ- ఆత్మకూరు

అమరచింత మండల కేంద్రంలో మంగళవారం మార్కండేయ స్వామి దేవాలయంలో ఎం ఎస్ ఎం ఆధ్వర్యం లో సైబర్ సెక్యూరిటీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర హాజరైనారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అపరితత వ్యక్తుల నుండి ఫోన్లను కాల్స్ రిసీవ్ చేసుకోవద్దని, ఎవరైనా ఓటీపీ ఇతర వివరాలు అడిగితే ఇవ్వవద్దని, అలాగే మరికొందరు మీపై కేసులు నమోదు చేయబడ్డాయని భయభ్రాంతులకు గురిచేసి వివరాలు అడుగుతారని అట్టి వివరాలు వ్యక్తిగత మైనవి ఎవరికి ఇవ్వకూడదని ఆధార్ కార్డు నెంబరు కూడా ఇతరులకు ఇవ్వకూడదని ఆయన పేర్కొన్నారు. ఎవరైనా సైబర్ నేరగాళ్లతో డబ్బులు కోల్పోయినట్లు అయితే పోలీసులను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజకుమార్ ,ఎస్ఐ సురేష్, పట్టణవాసులు పాల్గొన్నారు.

నేడు ఎస్‌బీఐ నూతన బ్యాంకు ప్రారంభం

నవతెలంగాణ వీపనగండ్ల.



చిన్నబ్బాయి మండల కేంద్రంలో శుక్రవారం రోజు భారతీయ స్టేట్ బ్యాంకు నూతన బ్యాంకును ప్రారంభం చేయడం జరుగుతుందని ఎస్బిఐ అధికారులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గురువారం బ్యాంకు అధికారులు పెట్రోల్ బంక్ పక్కన భారతీయ స్టేట్ బ్యాంక్ చిన్నంబాయి శాఖ ఏర్పాట్లను బ్యాంకు ఉన్నతాధికారులు పరిశీలించారు మండల ప్రజలు బ్యాంకు సేవలను సద్వినియోగించుకోవాలని వారు కోరారు

శ్రీశైలం పాదయాత్రగా తరలిన శివ స్వాములు

నవ తెలంగాణ వీపనగండ్ల.

మండల పరిధిలోని గోవర్ధనగిరి గ్రామానికి చెందిన పలువురు శివ స్వాములు గురువారం గ్రామంలోని, శివాలయం ,ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఇరుముడులు వేసుకొని శ్రీశైలం కు ,కాలి నడకన పాదయాత్రగా తరలి వెళ్లారు

తాగునీటికి ఇబ్బందులు లేకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలి

నవతెలంగాణ- వనపర్తి రూరల్



వేసవికాలం సమీపిస్తున్న నేపథ్యంలో గ్రామాలలో, పట్టణాలలో తాగునీటికి ఇబ్బందులు లేకుండా ముందస్తుగా అన్ని పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సంబంధిత అధికారులకు ఆదేశించారు. మంగళవారం నాడు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తాగునీరు, నిరంతర విద్యుత్తు వివిధ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవిన్యూ జి వెంకటేశ్వర్లు హాజరయ్యారు ఈ సందర్భంగా శాంతి కుమారి మాట్లాడుతూ. రాష్ట్రంలో అన్ని జిల్లాలలో వేసవిని దృష్టిలో ఉంచుకొని తాగునీటి సమస్యలు రాకుండా ముందస్తుగా పకడ్బందీ చర్యలను చేపట్టాలని ఆమె ఆదేశించారు, జిల్లాలలో ఉన్న నీటి వనరులను వేసవికి సిద్ధం చేసుకోవాలని ఆమె సూచించారు. అంతరాయం లేకుండా విద్యుత్తు అందించేందుకు కూడా చర్యలు చేపట్టాలని ఆమె కలెక్టర్లకు సూచించారు. రవి సీజన్ ను దృష్టిలో పెట్టుకొని రైతులకు కావలసిన యూరియా అందుబాటులో ఉందో లేదో పరిశీలించుకోవాలని, రేషన్ కార్డులకు సంబంధించి ప్రజా పాలన గ్రామసభలలో వచ్చిన దరఖాస్తులను డేటా ఎంట్రీ పూర్తి చేయాలని, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలో రెగ్యులర్ గా సందర్శించాలని, విద్యార్థులకు ఆహారంలో గాని ఇంకా ఇతర ఏవైనా సమస్యలు ఉంటే వాటిని ఎప్పటికప్పుడు పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. జిల్లాలోని అన్ని గ్రామాలు, మున్సిపాలిటీలలో నీటి వనరులను అధికారులు పర్యవేక్షించాలని, బోర్ వెల్ మరమ్మత్తులు, మిషన్ భగీరథ లీకేజీలు, ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే వాటిని పరిష్కరించాలని ఆయన ఆదేశించారు. ప్రజలకు తాగునీటి సరఫరా చేయడంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు. జిల్లాలో విద్యుత్ సరఫరాలు ఆటంకం లేకుండా నిరంతరం విద్యుత్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులకు ఆయన ఆదేశించారు విద్యుత్ సరఫరా లో ఏమనా సమస్యలు ఉంటే తెలియజేయాలని, విద్యుత్ సరఫరాకు సంబంధించి ఎప్పటికప్పుడు ప్రతిరోజు నివేదికను సమర్పించాలని ఆయన అన్నారు ప్రజలు ఎవరైనా విద్యుత్ సమస్యలు ఎదుర్కొంటే 1912 హెల్ప్ లైన్ నెంబర్ కు కాల్ చేసి తమ సమస్యలు తెలపాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రైతులకు సరిపడు యూరియా బస్తాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా వ్యవసా అధికారికి ఆయన సూచించారు ఈ సమావేశంలో జడ్పీ సీఈవో యాదయ్య, మిషన్ భగీరథ ఈఈ మెగా రెడ్డి, విద్యుత్ శాఖ ఎస్ ఇ రాజశేఖర్, జిల్లా వ్యవసాయ అధికారి గోవిందు నాయక్, జిల్లా నీటిపారుదల శాఖ ఎస్ ఈ శ్రీనివాసులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఇసుకను ఉచితంగా ఇవ్వాలని ధర్నా

నవతెలంగాణ -వనపర్తి రూరల్



జిల్లాలో ఇసుకను ఉచితంగా ఇవ్వాలని బిల్డింగ్, ఇతర కన్స్ట్రక్షన్స్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభికి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షులు గంధం మదన్, జిల్లా కార్యదర్శి బొబ్బిలి నిక్సన్ లో మాట్లాడుతూ. బిల్డింగ్ వర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని, వెల్ఫేర్ బోర్డులో ఆరు నెలలుగా ఆన్‌లైన్ సరిగా పనిచేయని కారణంగా పెండింగ్ క్లెయిమ్స్, రెన్యువల్ నమోదు వంటి సమస్యలను పరిష్కరించడం లేదని వారన్నారు వనపర్తి జిల్లాలో 450 క్లెయిమ్స్ పెండింగ్ లో ఉన్నాయని , లబ్ధిదారులకు ఎలాంటి నష్టపరిహారం చెల్లించలేదని వారన్నారు. వాగులలో, చెరువులలో, కాలువలలో సమృద్ధిగా దొరికేటటువంటి ఇసుకను అన్ని రకాల నిర్మాణాలకు ఉచితంగా సరఫరా చేయాలని వారు డిమాండ్ చేశారు. వెల్ఫేర్ బోర్డు అడ్వైజర్ కమిటీని కార్మిక సంఘాల ప్రతినిధులతో నియమించాలని, బోర్డు నిధులు వ్యర్థం కాకుండా కార్మికుల సంక్షేమం కోసమే ఖర్చు చేయాలని వారు కోరారు. కోటి రూపాయల పై న వ్యాయంతో నిర్మించేటటువంటి నిర్మాణాలపై రెండు శాతం సెస్సు వసూలు చేయాలని వారు కోరారు, గత ప్రభుత్వం అసెంబ్లీలో ప్రకటించినటువంటి లక్ష మోటార్ సైకిళ్లను కార్మికులకు అందించుటకు నిబంధనలను రూపొందించాలని వారు కోరారు, కార్మికుడు ప్రమాదానికి గురై మరణిస్తే 10 లక్షల రూపాయలు, తాజా మరణానికి 5 లక్షల రూపాయలు, దహన సంస్కారాలకు, వివాహ కానుకలకు లక్షకు పెంచాలని, 60 సంవత్సరాలు నిండిన కార్మికులకు నెలకు వెల్ఫేర్ బోర్డు ద్వారా నెలకు పదివేల పెన్షన్ ఇవ్వాలని వారు కోరారు, వనపర్తి లో పనులకు వెళ్లేందుకు అడ్డాలను ఏర్పరచుకున్నారని అటువంటి అడ్డాల దగ్గర షెడ్లు నిర్మాణం చేసి మంచినీటి వసతి, మరుగుదొడ్లను ఏర్పాటు చేయాలని, ఖాళీగా ఉన్నటువంటి ఏఎల్ఓ ఎల్ఓ బి సిఎల్ జూనియర్ , సీనియర్ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేయాలని వారు కోరారు. పెన్షన్ సౌకర్యం, స్కాలర్షిప్, గృహ వసతి సౌకర్యాలు కల్పించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు కే వెంకటయ్య, డి కురుమయ్య ,సి పుల్లయ్య, జి గొట్టాన్ని, నందిమల్ల రాములు, పి కురుమూర్తి, ఎం రాములు, నాగన్న, జి భాస్కర్ ,జి రవి, కల్వరాల రాములు నరసింహులు, ఎల్ల స్వామి, బి రాములు, నరేందర్ ఉన్నారు.

పెండింగ్ లో ఉన్న కేసుల పరిష్కారానికి లోక్ అదాలత్

- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వి రజినీ

నవతెలంగాణ వనపర్తి రూరల్



సంవత్సరాల తరబడి పెండింగ్ లో ఉన్నటువంటి కేసుల పరిష్కారానికి జాతీయ లోక్ అదాలత్ గొప్ప అవకాశం అని దీనిని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎంఆర్ సునీత అన్నారు. మంగళవారం జిల్లా కోర్టు సమావేశ మందిరంలో ఈనెల 8వ తేదీన నిర్వహించనున్నటువంటి జాతీయ లోక్ అదాలత్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వి రజినీతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ. సంవత్సరాల తరబడి పెండింగ్లో ఉన్నటువంటి సివిల్ క్రిమినల్ కేసులను ఈనెల 8న నిర్వహించనున్నటువంటి లోక్ అదాలత్ ద్వారా వివాదాలను పరిష్కరించుకోవచ్చని ఆమె అన్నారు, కోర్టులకు వెచ్చించే సమయాన్ని ఆదా చేసుకోవడమే కాకుండా కోర్టు ఫీజు కూడా వాపస్ పొందవచ్చునని ఏదైనా ఒక సారీ లోకాదాలత్ లో పరిష్కారం అయింది అంటే అది శాశ్వతంగా పరిష్కారమైనట్లేనని ఆమె తెలిపారు. కేసుల విషయంలో మన రాష్ట్రంలో వనపర్తి జిల్లా స్థానం రాను రాను మెరుగుపడుతుందని గత డిసెంబర్ 14వ తేదీన నిర్వహించినటువంటి లోకదాలత్ వనపర్తి జిల్లా కోర్టు అత్యధిక కేసుల పరిష్కారం చేసి రాష్ట్రంలో 22వ స్థానంలో నిలిచిందని అదేవిధంగా 8న జరగబోయే లోకాదాలత్ ద్వారా మరిన్ని కేసుల పరిష్కారం ద్వారా జిల్లా కోర్టు మరింత మెరుగైన స్థానాన్ని సాధిస్తుందని ఆమె ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

వీపనగండ్లకు అంబులెన్స్ మంజూరు

నవతెలంగాణ వీపనగండ్ల.



మండల కేంద్రానికి అంబులెన్స్ సౌకర్యం లేక రోగులు, ప్రజలు సరైన వైద్యం సకాలంలో అందక అనేకమంది చని పోవడం జరిగింది. దీంతో గ్రామ ప్రజలు పార్టీల నాయకులు అంబులెన్స్ మంజూరు చేయాలని ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు. గతంలో మంజూరైన అంబులెన్స్ ఇతర ప్రాంతానికి తీసుకెళ్లడంతో వీపనగండ్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు రాష్ట్ర ఎక్సైజ్ పర్యటక శాఖ మంత్రి దృష్టికి తీసుకువెళ్లగా మంత్రి స్పందించి ఎట్టకేలకు వీపనగండ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అంబులెన్స్ తిరిగి తీసుకు రావడం జరిగింది. త్వరలో మంత్రి చేతుల మీదుగా అంబులెన్స్ ప్రారంభం చేయడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డాక్టర్ గోదాల బీరయ్య యాదవ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్ రవీందర్ రెడ్డి ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

ఆత్మకూరు లో పందుల అపహరణ.

నవతెలంగాణ -ఆత్మకూరు.



ఆత్మకూరు పట్టణంలో పందుల అపహరణ జరిగిన సంఘటన చోటు చేసుకున్నది. ఎస్ఐ నరేందర్ తెలిపిన వివరాల ప్రకారం. సోమవారం రాత్రి నిన్న రాత్రి సుమారు ఒకటి గంట 30 నిమిషాలకు ఆత్మకూరు పరమేశ్వర చెరువు కట్ట పైన ఉన్న బ్రిడ్జి కింద ఉన్న పందులు కొట్టంలో నుంచి నలుగురు గుర్తు తెలియని వ్యక్తులు అక్కడ కాపలాగా పడుకున్న చెన్నయ్య మరియు పరుశరాములు అనే ఇద్దరు అన్నదమ్ములను రాళ్లతో గాయపరిచి పై వారికి చెందిన సుమారు 30 పందులను నెంబర్ ప్లేట్ లేని ఒక బొలెరో వాహనంలో దొంగతనం చేసుకుని వెళ్లడం జరిగింది.ఇట్టి సంఘటనపై ఆత్మకూరుకు చెందిన ఎరుకలి చెన్నయ్య గారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

ముదిరాజుల భూమి పక్షపత్రిక ఆవిష్కరణ

- ముదిరాజ్ మత్స్య కారుల రాష్ట్ర నాయకులు భయ్యా వెంకటస్వామి

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి



నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని పంచాయతీరాజ్ భవనం దగ్గర ముదిరాజుల భూమి పక్షపత్రికను నాగర్ కర్నూల్ జిల్లాలోని ముదిరాజ్ మత్స్య కారుల రాష్ట్ర నాయకులు భయ్యా వెంకటస్వామి జిల్లా వైస్ ప్రెసిడెంట్ తుమ్మల అల్లోజి ఆధ్వర్యంలో పక్ష పత్రికను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని మత్స్యపారిశ్రామిక సహకార సంఘాల యొక్క సమస్యలను పత్రిక ద్వారా వెలుగులోకి తెచ్చి పరిష్కరించే అవకాశం ఈ పక్షపత్రిక ద్వారా ఉంటుందన్నారు. సమస్యలను పదిమంది దష్టికి తీసుకువెళ్లే విధంగా జాతికి జరుగుతున్న అన్యాయాలను ఎలుగెత్తి చూపే విధంగా ఉంటుందన్నారు. పత్రికల ద్వారా మత్స్యపారిశ్రామిక సహకార సంఘం నాయకులకు అవకాశ ముంటుం దన్నారు. సంఘ పటిష్టత కొరకు జాతి ఆర్థిక అభివృద్ధి కొరకు రాజకీయ అభివృద్ధి కొరకు సలహాలను సూచనలను ఈ పత్రిక ద్వారా మత్స్యకారుల చెంతకు చేరే విధంగా ఉంది గుర్తు చేశారు.ప్రజాస్వామ్యంలో పత్రికలు అత్యంత కీలకమైన ఒక సామాజిక వర్గానికి పత్రిక రావడం శుభసూచక మన్నారు. కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లాలోని మత్స్య కారులు కాంగ్రెస్ నాయకులు మంతటి సలేశ్వరం, థవిటి నరసింహ,గొడుగు సహదేవుడు, ఈర్ల శోభన్, సంజీవపురం సైదులు,పర్వతాలు, బాబు,యాదయ్య,రాజు, గుల్ల హరికృష్ణ, అర్జున్, యానమౌని తిరుపతయ్య, సైదులు, తదితరులు పాల్గొన్నారు

ఇంటిలో మంటలు

నవతెలంగాణ వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలోని బాలాజీ నగర్ తాళ్లచెరువు సమీపంలో రేకుల షెడ్ లోపల నుండి మంగళవారం లోపలి నుండి మంటలు, పొగలు కనిపించడంతో స్థానికులు ఫైర్ సిబ్బందికి సమాచారం తెలుపగ స్పందించిన ఫైర్ సిబ్బంది అక్కడికి వచ్చి మంటలను ఆర్పు తున్నారు. ఆ ఇంటి లోపల ఎవరు కూడా లేనందువల్ల ఎటు వంటి ప్రాణనాష్టం సంభవించలేదని ,కార్పెంటర్ గోదామని, స్థానికులు తెలిపారు.



మార్కెట్ సముదాయ నిర్మాణం పనులను ఎమ్మెల్యే పరిశీలన

నవతెలంగాణ- వనపర్తి రూరల్



ఖిల్లా గణపురం మండల కేంద్రంలో నిర్మిస్తున్నటువంటి నూతన సమీకృత మార్కెట్ సముదాయాల నిర్మాణం పనులను మంగళవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పరిశీలించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో ఈ మార్కెట్ ఉపయోగంలోకి వస్తే ఎంతోమంది చిరు వ్యాపారులకు దోహదపడుతుందని ఆయన అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రానికి మహబూబ్నగర్ జిల్లా కేంద్రానికి మధ్యలో ఉండే ఖిల్లా గణపురం మండలం అన్ని రకాల వ్యాపారులకు నిలువుగా ఉంటుందని, గ్రామీణ ప్రాంతాల వారికి, గిరిజనులకు వ్యాపారాలు చేసుకోవడానికి అనువుగా ఉంటుందని ఆయన అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు.ఖిల్లా గణపురంతో పాటు పెద్దమందడి, మూసాపేట్, బిజినపల్లి, భూత్పూర్ మండల ప్రజలు అనునిత్యం ఇక్కడికి వస్తూ ఉంటారని, వ్యాపారాలకు అణువుగా ఉండే ఈ మండల కేంద్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరుస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ క్యామ వెంకటయ్య, మాజీ జెడ్పిటిసి సోలిపురం రవీందర్ రెడ్డి, వెంకట్రావు, సాయి చరణ్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నవీన్ రెడ్డి, ప్రకాష్, రాజు, రమేష్, జయకర్, లక్ష్మారెడ్డి, నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

నవ తెలంగాణ- పెబ్బేరు



పెబ్బేరు మండలం వైశాఖపూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులు ఉపాధ్యా యులు గా స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జీహెచ్ఎంగా మేనక ,ఎంఈఓ గా జగన్మోహన్ ,డీఈవోగా రాంచరణ్, జిల్లా కలెక్టర్గా బి మీనాక్షి పదవులు చేపట్టి బాధ్యతగా నిర్వహించారని ఉపాధ్యా యులకు పాఠాలు బోధించిన విద్యార్థినిలకు ఫస్ట్ సెకండ్ బహుమతులు అందజేశామని స్కూల్ ప్రధానోపాధ్యాయుడు ఈ మల్లికార్జున్ తెలిపారు.

డాక్టర్లతో జిల్లా వైద్య అధకారి సమీక్ష సమావేశం

నవతెలంగాణ -వనపర్తి రూరల్



జిల్లా వైద్యశాఖ కార్యాలయంలో డాక్టర్లతో జిల్లా వైద్యశాఖ అధికారి అల్లే శ్రీనివాసులు సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. వైద్య అధికారులు, సూపర్వైజర్లు ప్రతిరోజు ఉదయమే ఫీల్డ్ లకు వెళ్లి సర్వే కార్యక్రమాన్ని పర్యవేక్షించాలన్నారు. అనుమానితులను గుర్తించి వారి నుండి తినకముందు షుగర్ పరీక్షలు, హెచ్ బి ఏ వన్ సి పరీక్షలు నిర్వహించి నిర్ధారించాలన్నారు. ప్రతిరోజు రిపోర్టును జాగ్రత్తగా పరిశీలించి పంపిం చాలన్నారు.అనుమానితుల లిస్టును అప్డేట్ చేసుకుంటూ ఉండాలని ఆయన సూచించారు. ఈ నెల 20 నుండి మార్చి 31వ తేదీ వరకు ఎన్సీడీ స్పెషల్ డ్రైవ్ నిర్వహించి మిగిలిపోయిన 30 సంవత్సరాలు దాటినటువంటి వారందరికీ హైపర్ టెన్షన్ ,డయాబెటిస్, క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించి ఎన్సీడీ పోర్టల్ నందు అప్డేట్ చేయాలని ఆయన వారికి ఆదేశించారు. ప్రతిరోజు రిపోర్టును జిల్లా అధికారులకు చేరవేయాలని ఆయన సూచించారు .ఈ సమీక్ష సమావేశంలో అన్ని కేంద్రాల వైద్యాధికారులు, రిపోర్టింగ్ సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

స్వయం ఉపాధి శిక్షణ కేంద్రం ఏర్పాటుకు అనుమతులు..

నవతెలంగాణ వనపర్తి రూరల్

గ్రామీణ ప్రాంతాలలోని యువతకు స్వయం ఉపాధిలో స్వావలంబన పొందేందకు ప్రభుత్వం వనపర్తి జిల్లా కేంద్రంలో స్వయం ఉపాధి శిక్షణ కేంద్రం ఏర్పాటుకు అనుమతులు మంజూరు చేసినట్లు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. రెండు కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టే ఈ నిర్మాణానికి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పూర్తిస్థాయిలో సహకారం అందించినట్లు ఆయన తెలిపారు. ఈ శిక్షణ కేంద్రం ఏర్పాటుతో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని, ఈ కేంద్రంలో అందించే ప్రత్యేక శిక్షణతో యువకులకు వివిధ సంస్థలలో ఉపాధి కల్పన లభిస్తుందని, ఈ శిక్షణ కేంద్రం మంజూరు కోసం కృషిచేసిన నాగర్కర్నూల్ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లు రవికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ శిక్షణ కేంద్రం వనపర్తి ల ఏర్పాటు అయ్యేందుకు పూర్తిస్థాయిలో సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర రాజా నరసింహ, జూపల్లి కృష్ణారావుకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.

డీజే సంస్కృతి మానుకోండి సాంప్రదాయ నృత్య కలను ప్రోత్సహించండి

నవతెలంగాణ వనపర్తి రూరల్

జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ హిందూ వాహిని కార్యకర్తలతో ఛత్రపతి శివాజీ శోభాయాత్ర నిర్వహణపై సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. భిన్నత్వంలో ఏకత్వంగా భారతదేశం విరజల్లుతుందన్నారు. ఒక మతాన్ని ఇంకో మతం వారితో పరస్పరం ఆదరించుకుంటూ పండగలు జరుపుకునే సంస్కృతి జిల్లాలో ఉన్నదని, అన్ని మతాల సారం ఒక్కటేనని ఆయన అన్నారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి కార్యక్రమాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఇతర మతస్తులను గౌరవిస్తూ శాంతియుతంగా జరుపుకోవాలని ఇలాంటి సమయాలలో తమ ఐక్యతను చాటుకోవాలని మన జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆయన అన్నారు.ఈ ఊరేగింపులు సాంప్రదాయ జానపద నృత్య ప్రదర్శనలు జరుపుకోవాలన్నారు. సన్నాహక కార్యక్రమాలు సస్కృతి సంప్రదాయ బద్దంగా ఉండాలని ఎవరి మనోభావాలు దెబ్బ తినకుండా ప్రవర్తించాలని, డీజే సౌండ్ సిస్టంను ఉపయోగించకూడదని ఆయన తెలిపారు శోభాయాత్ర సమయంలో ఏమైనా సంఘటనలు జరిగితే తమ దృష్టికి తీసుకు రావాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు, డిసిఆర్బి డిఎస్పి ఉమామహేశ్వరరావు, స్పెషల్ బ్రాంచ్ సిఐ నరేష్, వనపర్తి పట్టణ ఎస్సై హరిప్రసాద్, వనపర్తి జిల్లా హిందు వాహిని జిల్లా అధ్యక్షులు అరుణ్ కుమార్ గౌడ్ , కొత్తకోట, ఆత్మకూర్, పెబ్బేర్ ,శ్రీరంగాపూర్, హిందు వాహిని మండల అధ్యక్షులు, హిందువాని కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న మిషన్ మధుమేహ సర్వే

నవ తెలంగాణ- పానగల్



మండల పరిధిలోని కేతపల్లి గ్రామంలో మిషన్ మధుమేహ సర్వే కొనసాగుతుంది గ్రామంలో 30 సంవత్సరాలు దాటిన వారందరినీ హెల్త్ సూపర్వైజర్ రామచందర్ రక్త పరీక్షలు చేసి నిర్ధారించారు. నిర్ధారణ అయినా వారికి ఆహార అలవాట్లలో మార్పులు చేపట్టాలన్నారు. ప్రతిరోజు నడక యోగ చేస్తూ వైద్యులు సూచించిన మందులను తప్పనిసరిగా వాడాలని సూచించారు .ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్త శ్రీ లక్ష్మీ ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జమ్మాపూర్ పునరుద్ధరణ పై అభినందనలు

నవతెలంగాణ -పాన్‌గల్



మండల పరిధిలోని జమ్మాపూర్ గ్రామానికి ఆర్టీసీ బస్సు లేక ప్రజలు ఇబ్బందులు పడు తుంటే రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి మాజీ జెడ్పిటిసి కేతపల్లి రవి నాయకులు తీసుకెళ్లగా మంత్రి స్పందిస్తూ ఆర్టీసీ బస్సు పునరు ద్ధరణకు ఆర్టీసీ అధికారులకు విన్నవించడంతో ఆర్టీసీ డిఎం బస్సును పునర్ధి ంచారు. దీంతో ఆర్టీసీ డిఎం లో శాలువాతో ఘనంగా సన్మానించి బస్సు పున రుద్ధరణ కృషిచేసిన మంత్రికి అధికారులకు మాజీ జెడ్పిటిసి, నాయకులు అభినందనలు తెలిపారు.

వాకిటి బాలరాజుకు ఘనంగా సన్మానం

నవతెలంగాణ- పెబ్బేరు



టీడీపీ సభ్యత్వంలో భాగంగా నాగర్ కర్నూల్ పార్లమెంట్ లోనే అత్యధికంగా వ్యక్తిగతగా 500 సభ్యత్వాలు నమోదు చేయించిన సందర్భంగా పెబ్బేరు పట్టణం కు చెందిన తెలుగుదేశం నాయకుడు వాకిటి బాలరాజు కు హైదరాబాద్ తెలుగుదేశం పార్టీ కార్యాలయం (ఎన్టీఆర్)భవనం లో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ సన్మానం కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పొలిటిబ్యూరో సభ్యులు అరవింద్ కుమార్ గౌడ్, బక్కని నర్సింహా రాష్ట్ర కార్యదర్శి ఎస్. రామన్ గౌడ్ పాల్గొన్నారు.

3
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
బుధవారం | ఫిబ్రవరి 19, 2025 | www.navatelangana.com

జీపీ కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు



నవతెలంగాణ-బల్మూరు

గ్రామపంచాయతీ కార్మికులు గ్రామాలలో వెట్టిచాకిరి చేస్తున్నారని, తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల కమిటీ సమావేశం మండల అధ్యక్షులు నిరంజన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా శ్రీనివాసులు హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో గ్రామపంచాయతీ కార్మికులు గ్రామాలలో వెట్టిచాకిరి చేస్తున్నారని, గత ప్రభుత్వం పారితోషికాలు ఇస్తూ ఎట్టి చేయించుకుంటే, కనీస వేతనం అమలు చేయాలని అనేక పోరాటాలు చేసిన ఫలితం లేకపోవటంతో గ్రామపంచాయతీ వర్కర్లు అందరూ కూడా కలిసికట్టుగా బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఇంటికి పంపించారన్నారు. ఇప్పటికైనా తెలంగాణలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచన చేసి గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇస్తామని, ఇచ్చిన హామీని నిలబెట్టుకునే దాని కోసం ఈ బడ్జెట్ సమావేశాల్లోనే చట్టాన్ని పాస్ చేసి కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిచో రాబోయే కాలంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగానే గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన ఉద్యమ పోరాటాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల నాయకులు శంకర్ నాయక్, గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బత్తుల వెంకటేష్, మండల నాయకులు ఈశ్వరయ్య, బాలస్వామి, చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న బాధితుల రిలే నిరాహార దీక్షలు

- కళ్ళకు నల్ల గంతలతో నిరసన



నవతెలంగాణ- వంగూరు

చారగొండ బాధితుల పోరాటానికి సీపీఐ(ఎం) ఎర్రజెండా తోడుగా నిలుస్తుందని సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు చిలుక బాల్ రెడ్డి అన్నారు. ఇండ్లు కోల్పోయిన బాధితులు చేస్తున్న వెళ్లే నిరాహార దీక్షలు 8వ రోజుకు చేరాయి. ప్రభుత్వం దిగివచ్చి బాధితులకు తమ న్యాయమైన కోరికలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఫిబ్రవరి 5వ తేదీ నుంచి నేటి వరకు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ప్రభుత్వానికి విన్నవించిన స్పందన కరువైందన్నారు. బాధితులకు ఎర్రజెండా ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. సీపీఐ(ఎం) వంగూరు, చారకొండ ఏరియా కమిటీ కార్యదర్శి బి.బాలస్వామి, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పులిజాల పరుశురాములు, వంగూరు మండల కార్యదర్శి వెంకటయ్య రిలే దీక్షలో కూర్చున్న ఇండ్లు కోల్పోయిన బాధితులకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలమూరు అధ్యయన వేదిక నాయకులు చింతపల్లి అశోక్, బాధితులు జిల్లా అలివేల, చిట్టెమ్మ, బోనాలపల్లి వెంకటమ్మ, నిర్వాసితుల పోరాట కమిటీ ప్రధాన కార్యదర్శి సీమార్ల విజయ, గుండె అనసూయమ్మ, లాలమ్మా తదితరులు పాల్గొన్నారు.

'విద్యా, క్రీడల్లో విజయాలు సాధించాలి'



నవతెలంగాణ-బిజినపల్లి

విద్యార్థులు విద్యా క్రీడలు రెండింటిలో శ్రమించడం ద్వారా ప్రావీణ్యం సాధించడంతో పాటు జీవితంలో విజయాలను పొందవచ్చునని వ్యవసాయ పరిశోధన కేంద్రం ఏడీఆర్ డాక్టర్ సి.సుధాకర్ అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ అగ్రికల్చరల్ యూనివర్శిటీ అంతర్ రాష్ట్ర పాలిటెక్నిక్ ఆటలు, క్రీడలు, సాంస్కృతిక సాహిత్య పోటీల్లో పాలెం పాలిటెక్నిక్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. టేబుల్ టెన్నిస్, వ్యాస రచనలో మొదటి బహుమతి. వాలీబాల్, షటిల్ బ్యాడ్మింటన్, డిస్క్ త్రో, లాంగ్ జంప్‌లో ద్వితీయ బహుమతి. జావెలిన్ త్రో, 100 మీటర్ల పరుగు పందెంలో బాలికల విభాగంలో తృతీయ బహుమతి సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ క్రీడ పోటీలు పోటీలు సిద్దిపేట జిల్లా వ్యవసాయ పాలిటెక్నిక్ తోర్నాలలో ఈ నెల 13 నుంచి 15 వరకు నిర్వహించినట్లు తెలిపారు. బహుమతులు సాధించిన విద్యార్థులను మంగళవారం కళాశాల అధ్యాపక బృందం అభినందించి ప్రోత్సహించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.కళ్యాణి, ఓఐఎస్ఏ డాక్టర్ కె.శ్రీధర్, ఫిజికల్ డైరెక్టర్ బాల్‌రాజ్ యాదవ్, టీచింగ్ అసోసియేట్‌లు అభిలాష్‌రెడ్డి, జి.పార్వతి ఉన్నారు.

పాఠశాల ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-కోడేరు



మండల కేంద్రంలో ప్రాథమిక పాఠశాల వడ్డేవాడలో మండల విద్యాశాఖ అధికారి కె.భాస్కర్ శర్మ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల యొక్క సామర్థ్యాలను పరిశీలించారు. మధ్యాహ్న భోజన పథకంలో మెనూ ప్రకారం విద్యార్థులకు అందించాలని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు సంబంధించిన బోధన ప్రక్రియ వర్క్ బుక్‌లోనీ అన్ని ప్రక్రియలు పూర్తి చేయాలనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు జ్ఞానేంద్ర, సీఆర్‌పీ విజయ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రైతు ధర్నాకు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

నవతెలంగాణ-తాడూర్



తాడూరు మండల వ్యాప్తంగా గ్రామాల నుంచి ఆమనగల్లులో నిర్వహించనున్న రైతు ధర్నాకు మండల వ్యాప్తంగా రైతులు బీఆర్ఎస్ కార్య కర్తలు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గడ్డం మాషన్న, పర్వతాలు, కృష్ణయ్య, బాలకృష్ణలు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను ఏది నెరవేర్చకుండా సగంతోనే మొత్తం అయిపోయిందన్నట్టుగా ప్రచారం చేసుకుంటుందన్నారు. రైతు భరోసా, ఆసరా పింఛన్, ఇందిరమ్మ ఇండ్లు, యువతకు స్కూటీలు, నిరుద్యోగ భృతి అయినవి ఎన్నికల్లో ఇచ్చే హామీలను లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కేఆర్, మీసాల దేవయ్య, సాయిబాబా, మంచెల మల్లేష్, రాజు, భీమయ్య, పరశురాములు, మహేష్ పాలన్నారు.

నీళ్ల ట్యాంక్ చుట్టూ చెట్ల పొదలు

- నీళ్లు పట్టుకునేది ఎట్లా అని పలువురు ఆవేదన

నవతెలంగాణ-వంగూరు



మండలంలోని మాచినోనిపల్లి గ్రామంలో ఉన్న మినీ ట్యాంక్ చుట్టూ చెట్ల పొదలు అల్లుకొని ఉండటం వలన నీళ్ల పట్టుకోవాలంటే చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఆ కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంతకముందు సర్పంచులు ఉండడంతో గ్రామాల సమస్యలను పట్టించుకొని ఎప్పటికప్పుడు పరిష్కరించేవారు. కానీ ప్రస్తుతం అధికారుల పాలన, స్పెషల్ ఆఫీసర్ ఉండడంతో గ్రామాలలో ఉన్న సమస్యలను అంతగా పట్టించుకోవటం లేదని చెప్పసాగారు. సమస్యలను చెప్పుకోవాలంటే పట్టించుకునే నాథుడే కరువయ్యాడని వాపోయారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పట్టించుకోని గ్రామాలలో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

గిరిజన డిగ్రీ కళాశాలను జడ్చర్ల నుంచి అచ్చంపేటకు తీసుకురావాలి

- గిరిజన సేవా సంఘం నాయకులు



నవతెలంగాణ-అచ్చంపేట

తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్మాత్మకంగా గిరిజన ఆదివాసీ విద్యార్థుల విద్య కోసం 2017లో రాష్ట్రవ్యాప్తంగా 22 గిరిజన డిగ్రీ కళాశాలలను ఏర్పాటు చేసింది. అందులో భాగంగానే నాగర్‌కర్నూల్ జిల్లాకు ప్రభుత్వం ఒక గిరిజన పురుషుల డిగ్రీ కళాశాలను కేటాయించారు. ఎక్కువ సంఖ్యలో గిరిజన సామాజిక వర్గానికి చెందిన లంబాడీ, చెంచు, ఎరుకల విద్యార్థులు అచ్చంపేటలో అధికంగా ఉండడంతో అచ్చంపేటలో 2017 ఆగస్టులో ప్రారంభించారు. కానీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు 2019లో జడ్చర్లకు తర లించారని గిరిజన సేవా సంఘం నాయకులు ఆరోపించారు. ఎమ్మెల్యే డా. వంశీకృష్ణ మాట్లాడుతూ నల్లమల్ల ప్రాంతం అచ్చంపేట నియోజకవర్గంలో గిరిజనుల విద్యా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తానని, అదేవిధంగా గిరిజన డిగ్రీ పురుషుల కళాశాలను అచ్చంపేటకు తీసుకొస్తానని, అదేవిధంగా మన్ననూర్ నుంచి మొయినాబాద్‌లో తరలించిన సీఓఈ కళాశాలను అచ్చంపేట నియోజకవర్గానికి తీసుకోవడానికి ప్రయత్నం చేస్తున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు. ఈ కార్యక్రమంలో ఛత్రునాయక్, శ్రీనివాస్ నాయక్, నరసింహ నాయక్, వినోద్ నాయక్, జాను, శక్రు, బలరాం, దశరథం, భరత్, రమేష్, శివ, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్భాటానికి హద్దులేదు.. నిర్మాణానికి నిధులేవి..?

- మండలంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటుకు 26 ఎకరాలు గుర్తింపు
- నాలుగు నెలల క్రితం శంకుస్థాపన చేసిన ఎంపీ, ఎమ్మెల్యే
- ఇప్పటి వరకు నిధులలో జాప్యం
- కొడంగల్‌కు ఇచ్చే ప్రాధాన్యత అచ్చంపేటకు లేదా..?
- ప్రశ్నిస్తున్న ప్రతి పక్షాలు, ప్రజా సంఘాలు





నవతెలంగాణ-ఉప్పునుంతల

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ రాష్ట్ర వ్యాప్తంగా 105 నియోజకవర్గాల వ్యాప్తంగా నిర్మాణాలు చేపట్టి విద్యకు అధిక ప్రాధాన్యత కల్పించాలనే ఉద్దేశంతో గత సంవత్సరం అక్టోబర్‌లో కొన్ని ప్రాంతాల్లో శంకుస్థాపనలు చేశారు. అప్పటి నుంచి నాలుగు నెలలు గడిచిన నేటికి ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు కాకపోవడం గమనార్హం. చాలా నియోజకవర్గాల్లో ప్రభుత్వ స్థలాలు కొంతమేర జాప్యం జరిగినా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మస్థల నియోజకవర్గమైన నాగర్‌కర్నూల్ జిల్లాలోని అచ్చంపేట నియోజకవర్గం ఉప్పునుంతల మండలంలోని రాయిచేడ్ గ్రామంలో రెవెన్యూ అధికారులు సర్వే నిర్వహించి 26 ఎకరాల్లో స్థలాన్ని ఎంపిక చేశారు. గత సంవత్సరం అక్టోబర్ 11న రాష్ట్రవ్యాప్త శంకుస్థాపన కార్యక్రమాలకు ముఖ్యమంత్రి పిలుపునివ్వడంతో స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణతో కలిసి నాగర్‌కర్నూలు ఎంపీ మల్లురవి ఆర్భాటంగా శంకుస్థాపన చేశారు. కానీ నేటికి నిర్మాణ పనులకు నోచుకోలేదని ప్రతిపక్ష పార్టీలు, ప్రజా సంఘం నేతలు విమర్శిస్తున్నారు. స్థానిక ఎన్నికల దృష్ట్యా రాష్ట్ర ముఖ్యమంత్రి ఆర్భాటాలకు హద్దులు లేని హామీలను గుప్పిస్తున్నారు.

కానీ వాటిని నెరవేర్చడానికి నిధులేవని..? ప్రశ్నిస్తున్నారు. అయితే ఇదే విషయంపై మూడు రోజుల క్రితం రాష్ట్ర ముఖ్యమంత్రి రెండేళ్లలో నిర్మాణ పనులు పూర్తవ్వాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. అయితే ఇప్పటి వరకు టెండర్ దారులను పిలువలేదని, అందుకు సంబంధించిన నిధుల వివరాలు కూడా ప్రకటించలేదని ఉన్నతాధికారులు వెల్లడిస్తున్నారు.

కొడంగల్, మధిర, హుజూర్‌నగర్‌కు ఇచ్చే ప్రాధాన్యత అచ్చంపేటకు లేదా..?

తెలంగాణ రాష్ట్రంలో 105 నియోజకవర్గాల్లో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణాలు మంజూరు అయ్యాయి. కానీ పనులు మాత్రం కొడంగల్, మధిర, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లో మార్చి నుంచి పనులు ప్రారంభిస్తున్నారని తెలిపారు. మరి రాష్ట్ర ముఖ్యమంత్రి స్వస్థలం అచ్చంపేట నియోజకవర్గంలో కూడా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి 26 ఎకరాల్లో భూమిని గుర్తించి ఎంపిక చేసి ఎంపీ, ఎమ్మెల్యే చేతుల మీదుగా శంకుస్థాపన కూడా చేసి వదిలేశారు.

కానీ నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలని ప్రతిపక్షాలు, ప్రజా సంఘాలు నేతలు ప్రశ్నిస్తున్నారు. భూములు లేని నియోజకవర్గాల్లో జాప్యం జరగొచ్చు కానీ భూమి ఉన్నా కూడా పనులు ప్రారంభించకపోవటమేంటని అచ్చంపేటపై అభిమానం లేదా అని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అచ్చంపేట నియోజకవర్గానికి కేటాయించిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులకు నిధులు కేటాయించి టెండర్ ప్రక్రియను పూర్తి చేసి పనులు ప్రారంభించాలని ప్రతి పక్షాలు, ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఇప్పటికే ఆ స్థలం మందుబాబులకు అడ్డాగా మారి బీరు సీసాలు దర్శనమిస్తున్నాయని పలువురు ఆరోపణలు వ్యక్తం చేశారు.

ఉన్నత స్థాయికి ఎదగాలంటే విద్యనే ప్రధాన మార్గం

- కలెక్టర్ బాదావత్ సంతోష్





నవతెలంగాణ-అచ్చంపేట

అమ్రాబాద్ మండలం మన్ననూరు గ్రామంలోని గిరిజన గురుకుల పాఠశాలలో విద్యార్థులతో కలిసి సోమవారం రాత్రి జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ నిద్ర చేశారు. అంతకంటే ముందు పదో తరగతి విద్యార్థులకు గణితం బోధించారు. వచ్చే పదో తరగతి పరీక్షలలో మంచి మార్కులు తెచ్చుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కామన్ ఫుడ్ మెనూ వచ్చిన తర్వాత మెస్ ఛార్జీలు 40శాతం పెంచినట్లు తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేలా జిల్లా యంత్రాంగం కృషి చేస్తోందన్నారు. పిల్లలకు చదువులు ఎలా చెబుతున్నారు?, భోజనం నాణ్యత ఎలా ఉంది?, వసతులను పర్యవేక్షించడానికే అధికారులు రాత్రి పాఠశాలలోనే నిద్ర చేశారు. జిల్లాలో విరివిగా చేపట్టినట్లు కలెక్టర్ చెప్పారు. విద్యార్థుల సమస్యలను క్షేత్రస్థాయిలోనే అడిగి తెలుసుకుంటామన్నారు. విద్యార్థులతో కాసేపు సరదాగా గడిపి, వారి బాగోగులను తెలుసుకున్నారు. సమాజంలో ఉన్నత స్థాయికి ఎదగాలంటే విద్య ఒక్కటే ప్రధాన మార్గమని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ అధికారి, ఇతర శాఖల అధికారులు ఉన్నారు.

కెమెరాలతో నేరాలు అదుపు చేయొచ్చు : ఎస్పీ



నవతెలంగాణ-వంగూరు

చారకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా 32 కొత్త కెమెరాలను పెట్టడం జరిగింది. ఈ కెమెరాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్ హాజరై కెమెరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్క సీసీ కెమెరా 100 మందితో సమానమన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా మనం కూడా కొత్త టెక్నాలజీస్‌ని వాడుకోవాలన్నారు. ప్రతి విలేజ్‌లో కెమెరాలు పెట్టుకునే విధంగా మీరందరూ ముందుకు వచ్చి ప్రతి గ్రామంలో కెమెరాలను ఏర్పాటు చేసుకుంటే ఎటువంటి సంఘటనలు జరిగిన మనకు ఎవిడెన్స్‌గా ఉంటే నేరాలు త్వరగా అదుపులోకి వస్తాయన్నారు. 24గంటల పాటు కెమెరాలు వర్క్ చేస్తుంటాయి. కావున ఎటువంటి సంఘటనలు జరిగిన మనకు తెలిసే విధంగా చేస్తాయని దొంగతనాలు చాలావరకు జరగకుండా ఉంటాయని తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో ప్రతి ఆఫీసర్‌కి కొన్ని విలేజ్లను టార్గెట్ పెట్టి సీసీ కెమెరాలు కంప్లీట్ చేసే విధంగా కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి డీఎస్పీ వెంకటేశ్వర్లు, సీఐ విష్ణువర్ధన్ రెడ్డి, కల్వకుర్తి ఎస్ఐ మాధవరెడ్డి, చారకొండ ఎస్సై శంషాద్దీన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు : ఎమ్మెల్యే



నవతెలంగాణ-తాడూరు

ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు నిర్మించడానికి రూ.5లక్షలు దానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి నెరవేరుస్తూ ప్రజా పాలనలో ప్రగతి సాధిస్తామని ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి అన్నారు. తాడూరు మండల పరిధిలోని మంగళవారం గుట్టలపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులైన వారి ఇండ్లకు భూమి పూజ, ముగ్గు పోసి భూమి పూజ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రతి ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు కట్టించే సంకల్పంతోనే ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం కొనసాగుతుందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఏ ఒక్క హామీ నెరవేర్చలేదని, వాళ్ల పరిపాలించిన కాలంలో ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయలేదని మండిపడ్డారు. ఇందిరమ్మ కాలం నాటి నుంచి నేటి వరకు హయంలోనే అత్యధికంగా నిరుపేదలకు ఇండ్లు ఇవ్వడం జరిగిందన్నారు. రాబోయే కాలంలో ఇంకా అభివృద్ధి పనులను చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వల్లపు రెడ్డి, చైర్మన్ రామచంద్ర రెడ్డి, చందా మల్లయ్య, మాజీ డిప్యూటీ సర్పంచ్ బుచ్చయ్య, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

నూతన ఐమ్యాక్స్ లైట్లు ప్రారంభం



మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన నూతన ఐమ్యాక్స్ లైట్లు మంగళవారం ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మాటలు నిలబెట్టుకో వడం ముందుందన్నారు. భరోసా ఇందిరమ్మ ఇండ్లు, సీసీ రోడ్లు మొదలైన ఈ పనులను నిరంతరం కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మల్లయ్య, కోటేశ్వర్, మాజీ డిప్యూటీ సర్పంచు బుచ్చయ్య, శేఖర్, సత్యం, వెంకటస్వామి, రామ స్వామి, సంగముల కృష్ణయ్య తదితరులున్నారు.

మానవ అక్రమ రవాణాపై పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-ఉప్పునుంతల

మండల కేంద్రంలో 18 ఫిబ్రవరి మానవ అక్రమ రవాణా నివారణపై అవగాహనలో భాగంగా ఉమెన్ సేఫ్టీ వింగ్ అండ్ లేబర్ ఇండియా స్వచ్ఛంద సంస్థ రూపొందించిన వాల్ పోస్టర్‌ను ఉప్పునుంతల తహసీల్దార్ ప్రమీల మంగళవారం కార్యాలయం సిబ్బంది, స్థానిక ప్రజలతో కలిసి ఆవిష్కరించారు. వెట్టిచాకిరీ, ఇతర పనుల కోసం మనుషులను ఉపయోగిస్తే చట్టప్రకారం చర్యలు అని తహసీల్దార్ కేసీ.ప్రమీల అన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ సుజాత, నేషనల్ ఆదివాసి సాలిడారిటీ కౌన్సిల్ లీగల్ అడ్వైజర్ విజయ రాజు, పీపుల్స్ యూనియన్ ఫర్ లిబర్టీ అండ్ జస్టిస్ వైస్ ప్రెసిడెంట్ సిహెచ్.భూపతి, ఎఫ్ఎస్‌డీ సంస్థ ప్రతినిధులు కె.మహేష్, ఎ.వెంకట రాజు, బి.మహేష్, జయ ప్రకాష్, కోనేరు సంస్థ నుంచి అంజి, స్థానిక రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

సమాజానికి అనుగుణంగా శాస్త్ర విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

- ఏఎంఓ షర్ఫుద్దీన్



మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి :

మారుతున్న సమాజానికి అనుగుణంగా శాస్త్ర సాంకేతిక రంగంలో సాధించినటువంటి అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే సైన్స్ పట్ల మక్కువ పెంచుకొని శాస్త్రీయ పరిజ్ఞానాన్ని పెంపొందించుకుంటూ శాస్త్రవేత్తల యొక్క జీవిత చరిత్రలు ఆధారంగా తీసుకొని సైన్స్‌పై మక్కువ పెంచుకొని సమాజానికి ఉపయోగపడేలా తమ జీవితాన్ని తీర్చిదిద్దుకోవాలని అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ షర్ఫుద్దీన్ విద్యార్థులకు సూచించారు. నేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మేడిపూర్‌లో ఫోరమ్ ఆఫ్ ఫిజికల్ సైన్స్ టీచర్స్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి ఆన్‌లైన్ సైన్స్ టాలెంట్ టెస్ట్‌ను నిర్వహించి అందులో ప్రసంగించారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా స్థాయిలో ఎంపికైన ముగ్గురు విద్యార్థులకు రాష్ట్ర స్థాయి ఆన్‌లైన్ పరీక్ష మేడిపూర్ పాఠశాలలో నిర్వహించారు. సమావేశంలో ఎఫ్‌పీఎస్‌టీ అధ్యక్షులు ఎం.నాగరాజు మాట్లాడుతూ చిన్నతనం నుండే సైన్స్‌పై మక్కువ పెంచుకొని ప్రతి సైన్స్ ప్రతిభా పాటవ పోటీలలో పాల్గొనాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు త్యాగరాజు గౌడ్ మాట్లాడుతూ సైన్సును నిజజీవితానికి అనువయించుకొని చదివి ఉత్తీర్ణత సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌పీఎస్‌టీ జిల్లా కార్యదర్శి కృష్ణారెడ్డి, చైతన్య, బాలయ్య, రమేష్, శివకుమార్, శ్రీశైలం పాల్గొన్నారు.

బూజు పట్టిన లడ్డు ప్రసాదం.. ఇబ్బందుల్లో భక్తజనం

- చెడు వాసనతో పులిహోర
- లడ్డు ప్రసాదాలను పరిశీలించిన దేవాలయ కమిటీ సభ్యులు
- లడ్డు ప్రసాదాల కౌంటర్ సీజ్
- నోటీసులు జారీ చేశా.. లడ్డు కౌంటర్ సీజ్ చేశాం
- దేవలయ కమిటీ ఈవో సత్య చంద్రారెడ్డి





నవతెలంగాణ-ఊరుకొండ

అధికారుల అలసత్వం.. ప్రజా ప్రతినిధుల పట్టింపు లేని ధోరణి మూలంగా.. లడ్డు ప్రసాదాల టెండర్ దారుడు తన స్వార్థం కోసం నాసిరకంగా లడ్డు పసాదాలు తయారుచేసి క్యారీ బ్యాగులు, పేపర్ ప్యాకింగ్‌తో శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి దేవాలయానికి వచ్చే భక్తులను, యాత్రికులను నానా ఇబ్బందులకు గురి చేస్తున్నాదని పలువురు భక్తులు ఆరోపిస్తున్నారు. గత రెండు నెలలుగా ఆలయానికి వచ్చే భక్తులు, యాత్రికుల వద్ద మూడు లడ్డూలకు రూ.50, ఆరు లడ్డూలకు రూ.100 చొప్పున అదనంగా 10 రూపాయలు వసూలు చేయడం భక్తులకు భారమేనని.. లడ్డూలు నాసిరకంగా తయారు చేయడం వల్ల బూజు పట్టి పోయాయని.. పులిహోర పేపర్ ప్యాకేజీలో ప్యాక్ చేయడం వల్ల చెడువాసన వస్తుందని.. లడ్డు ప్రసాదాలు తినడం వల్ల పిల్లలు వాంతులు చేసుకున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయని పలువురు ఆరోపిస్తున్నారు.

మంగళవారం ఊరుకొండ మండల పరిధిలోని ఊరుకొండ పేట శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద భక్తులు కొనుగోలు చేసిన లడ్డు ప్రసాదాలలో బూజు పట్టిన లడ్లు, చెడు వాసన వస్తున్న పులిహోర దర్శనం ఇవ్వడంతో.. పలువురు భక్తులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఊరుకొండ పేట గ్రామానికి చెందిన కొందరు భక్తులు బూజు పట్టిన లడ్డులను గుర్తించి.. దేవాలయ కమిటీ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో తక్షణమే స్పందించిన దేవాలయ కమిటీ సభ్యులు అమరచింతల వెంకటమ్మ శ్రీనివాసులు, మొండేళ్ల రమేష్, గుండమోని మల్లేష్ యాదవ్‌లు వెంటనే దేవాలయానికి చేరుకొని దేవాలయ సిబ్బంది కొంకలి శ్రీశైలం ఆధ్వర్యంలో లడ్డు ప్రసాదాల కౌంటర్లోకి ప్రవేశించి.. లడ్డు ప్రసాదాలను పరిశీలించగా వందల కొలది లడ్లు బూజు పట్టి ఉండడం.. పులిహోర చెడు వాసన రావడం గుర్తించి వెంటనే ఆలయ కార్య నిర్వహణ అధికారి సత్యచంద్రారెడ్డికి సమాచారం ఇవ్వడంతో సానుకూలంగా స్పందించిన ఆలయ ఈవో మాట్లాడుతూ గత నెలలో దేవాలయ సిబ్బంది, దేవాలయ కమిటీ సభ్యుల సమక్షంలో పలుమార్లు హెచ్చరించడంతోపాటు నోటీసు జారీ చేశామని.. భక్తులను ఇబ్బందులకు గురి చేసే విధంగా నాసిరకంగా లడ్డు ప్రసాదాలు తయారు చేయడం సరికాదని.. నోటీసు జారీ చేయడంతో పాటు లడ్డు ప్రసాదాల కౌంటర్‌ను ఆలయ సిబ్బందితో సీజ్ చేయించారు. ఆలయ సిబ్బంది ఫోన్‌లో నవతెలంగాణతో మాట్లాడుతూ గతంలో కూడా చాలావరకు లడ్డుప్రసాదాలు విషయంలో ఫిర్యాదులు వచ్చాయని.. టెండర్ దారుడికి పలుమార్లు హెచ్చరించినా అతని తీరు మారడం లేదని.. భక్తులకు ఇబ్బంది కలిగించే విధంగా నాసిరకంగా లడ్లు తయారుచేసి విక్రయించినందున లడ్డు ప్రసాదాల కౌంటర్‌ను సీజ్ చేయడంతో పాటు అతని టెండర్‌ను రద్దుచేసి మళ్లీ టెండర్ వేస్తామని పేర్కొన్నారు.



ఎండోమెంట్ ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్తా..



దేవాలయం వద్ద అధిక డబ్బులకు లడ్డు ప్రసాదాలు విక్రయించి తమ కుటుంబంలోని పిల్లలు తినడం వల్ల గత వారంలో వాంతులు చేసుకున్నారని వాపోయారు. ఈ విషయంపై ఎండోమెంట్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశానని పేర్కొన్నారు. దేవుని ప్రసాదాల విషయంలో ఇలాంటి మోసాలకు పాల్పడడం సరికాదని వాపోయారు. టెండర్ దారుడి పై శాఖా పరమైన చర్యలు తీసుకునే వరకు పోరాడుతానని పేర్కొన్నారు. బూజు పట్టిన లడ్డు ప్రసాదాలను ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి భక్తులకు న్యాయం జరిగేలా చూస్తానని తెలిపారు.

- కొండోజు రాఘావాచారి, భక్తుడు, మహబూబ్‌నగర్.

కార్మిక , కర్షకులకు వ్యతిరేకంగా బడ్జెట్

- వామపక్ష నాయకులు
- కేంద్ర బడ్జెట్ పత్రాలను దహనం





నవతెలంగాణ - నారాయణపేట

2025 -26 సంవత్సర నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్మిక , కర్షక ప్రజల వ్యతిరేక బడ్జెట్ అని, కార్పొరేట్ శక్తులకు మేలు కలిగించే బడ్జెట్ అని సీపీఐ(ఎం) రాష్ట్రనాయకులు ఆర్. వెంకట్రాములు విమర్శించారు. మంగళవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో కేంద్ర నమూనా బడ్జెట్ పత్రాలను దహనం చేశారు. ప్రధాని మోదీ రైతు బడ్జెట్ అంటూనే రైతు రుణమాఫీకి తగిన బడ్జెట్ కేటాయించలేదని, విద్యుత్ సంస్కరణలతో వ్యవసాయరంగం పారిశ్రామిక రంగం కుదేలు అవుతాయన్నారు. ఉపాధి పథకానికి తగిన నిధులు కేటాయించలేదని, కార్మికులను బానిసత్వంలోకి నెట్టే నాలుగు కార్మిక కోడ్లు రద్దు చేయలేదని విమర్శించారు. అంగన్వాడీ, ఆశా, మధ్యాహ్న భోజన కార్మికుల, ఫీల్డ్ అసిస్టెంట్లు, వీవోఏ తదితర స్కీంలలో పనిచేస్తున్న కార్మికులను కార్మికులుగా గుర్తించి కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలన్న డిమాండ్‌ను పట్టించుకోలేదని విమర్శించారు. బీమా రంగంలో 74 శాతం ఉన్న ఎఫ్డిఐ ని 100 శాతానికి పెంచడం ఎల్ఐసి ని పూర్తిగా ధ్వంసం చేయడమేనని ఆందోళన వ్యక్తం చేశారు. ఖనిజ సంపద ప్రైవేటు కంపెనీలకు అప్ప జెప్పడం తదితర నిర్ణయాలతో బడ్జెట్ కూడుకొని ఉన్నదని అందువల్ల ఈ నమూన బడ్జెట్ పత్రాలను దహనం చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జీ. వెంకట్రామరెడ్డి , గోపాల్, మహేష్ కుమార్, కాశప్ప, శ్రీనివాస్, సీపీఐ (ఎంఎల్)మాస్ లైన్ నాయకులు నర్సింహా, ప్రశాంత్, నరాయణ, తదితరులు పాల్గొన్నారు.

సాగుకు యోగ్యం కాని భూమి..

297. 1 ఎకరాల

- సర్వేలో అధికారుల అంచనా..?
- అందని రైతు భరోసా



నవ తెలంగాణ - ఊట్కూర్

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గత ప్రభుత్వం భూమి ఉన్న ప్రతి రైతుకు సాగుచేసిన చేయకపోయినా ఏటా ఎకరాకు పదివేలు రైతు ఖాతాలో జమ చేసేది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో రాగానే ప్రతి రైతుకు సాగు భరోసా కింద రూ.12 వేలు చెల్లిస్తామని ప్రకటించింది. ఈ నేపథ్యంలో ప్రస్తుత ప్రభుత్వం రైతు భరోసా లబ్ధిదారుల ఎంపికకు సన్నతమై సర్వే చేపట్టింది. ప్రభుత్వ లెక్కల ప్రకారం మండలంలో.. గత ప్రభుత్వం చెల్లించిన రైతుబంధు వివరాలు.. ప్రస్తుతం సాగులో ఉన్న భూముల వివరాలు కొంత వ్యత్యాసం కనిపిస్తుంది. ప్రభుత్వ అధికారులు సాగులో లేని భూముల వివరాలను సేకరించారు. మండలంలోని 23 గ్రామ పంచాయతీలలో రియల్ ఎస్టేట్ వెంచర్లు కోళ్ల ఫారాలు, రాళ్లరప్పలు, గుట్టలు , ఇటుక పట్టీలు కాలనీలుగా మారిన భూమి వివరాలను తదితర అంశాలను పరిశీలించి సేకరించారు. దాదాపు మండల వ్యాప్తంగా 54959.34 ఎకరాల భూమి ఉంది. గత నెలలో చేపట్టిన సర్వేలో 929 రైతుల నుంచి దాదాపు 297. 1 ఎకరాల భూమిని సాగుకు యోగ్యం లేదని సర్వే ద్వారా తేలినట్లు అధికారుల ద్వారా తెలుస్తోంది. ప్రభుత్వ ఆదేశాల మేరకు .. అధికారులు సర్వేలు నిర్వహించారు. వీటిని పరిశీలిస్తే సాగులో ఉన్న భూముల రైతులకు (అర్హులైన) వారికి రైతు బంధు లభిస్తోంది. రాళ్ల రప్పలు, చెట్లు , రియల్ ఎస్టేట్ వెంచర్ల భూములకు పెట్టుబడి సహాయం అక్కర్లేదని సాగులో ఉన్న భూములకే సాయం అందిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. దీంతో సాగుకు యోగ్యం కాని భూములు గుర్తించినట్లు మండలంలో చర్చ జరుగుతుంది.

కొనసాగుతున్న అంతర్గత..

మార్కుల నమోదు పరిశీలన



నవతెలంగాణ - నారాయణపేట

మార్చి 22వ తేదీ నుండి జరగబోయే పదో తరగతి పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో అంతర్గత మార్కుల నమోదు నారాయణపేట మండలంలోని జాజాపూర్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సామర్థ్యం ఆధారంగా తెలుగు, హిందీ, ఆంగ్లం, గణిత శాస్త్రం, భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం, సాంఘిక శాస్త్రం ప్రతి సబ్జెక్టులో 20 మార్కుల నమోదు పరిశీలన చేశారు. ఈ నెల 21 నుంచి ఆన్‌లైన్లో మార్కుల నమోదు చేయవలసి ఉంటుంది. ప్రభుత్వ ప్రవేట్ పాఠశాలలో విద్యా ర్థుల సామ ర్థ్యాలను అంచనా వేసేందుకు క్షేత్రస్థాయి పరిశీలన బృందాలను విద్యాశాఖ ఏర్పాటు చేయడం జరిగింది. తేదీ18-2-2025న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్‌లో విద్యార్థుల సామర్థ్యం ఆధారంగా మార్కులను పరిశీ లించారు. ఈ కార్యక్రమంలో అంతర్గత మార్కుల నమోదు బృందం పి. సత్యనారాయణ సింగ్ రాధాకృష్ణ సల్మాన్ రాజ్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భారతి, విజయ, మధుసూదన్, భాను ప్రకాష్, నిర్మల, ప్రతాప్, నరసింహ శశిరేఖ, మంగళ, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ - నారాయణపేట

నారాయణపేట మండలం అప్పక్ పల్లిలో 132 కే.వీ. ఉపవిద్యుత్ కేంద్రానికి మద్దూర్ 132 కే.వి. నూతన లైన్ ఏర్పాటు చేస్తున్నందున బుధవారం ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సింగారం, కోటకొండ, చిన్న జట్రం , కోల్లంపల్లి, అప్పక్ పల్లి, ఉప విద్యుత్ కేంద్రాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు నారాయణపేట రూరల్ ఏ.ఈ. సాయినాథ్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉప విద్యుత్ కేంద్రాల కింద ఉన్న గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉండదని, వ్యవసాయ రంగానికి, కమర్షియల్ రంగాలకు విద్యుత్ అంతరాయం ఉంటుందని, రైతులు, వ్యాపారస్తులు విద్యుత్ అధికారులకు సహకరిచాలని రూరల్ ఏఈ కోరారు.

కళాశాల విద్యార్థులకు అవగాహన



నవ తెలంగాణ - ఊట్కూర్

నేషనల్ సెంటర్ ఫినాసియల్ విడ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రం లోని ప్రభుత్వ జూనియర్ కళాశా లలో విద్యా ర్థులకు డిబేట్ , క్రెడిట్ సేవింగ్ అకౌంట్ డిపాజిట్ లపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్ర మంలో విడ్స్ కౌన్సిలర్ చాన్ సుల్తానా, ప్రిన్సిపాల్ సత్యనా రాయణ , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం పర్యటనకు..
పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి : కలెక్టర్



నవ తెలంగాణ - నారాయణపేట

సీఎం పర్యటనకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. ఫిబ్రవరి 21న వివిధ అభివృద్ధి కార్యక్రమాల శంకు స్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసేందుకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నారాయణపేట జిల్లా కేంద్రానికి వస్తున్నారని, సీఎం పర్యటనకు సంబంధించి అన్ని ఏర్పాట్లను పగడ్బందీగా చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం నారాయణపేట మండలంలోని అప్పక్ పల్లి వద్ద గల మెడికల్ కళాశాలలో సీఎం పర్యటన ఏర్పాట్లపై ఎస్పీ యోగేష్ గౌతమ్ తో కలిసి కలెక్టర్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ నెల 21న మధ్యాహ్నం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెలికాప్టర్‌లో జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం చౌరస్తాలో ఏర్పాటు చేస్తున్న హెలిప్యాడ్ వద్దకు చేరుకుంటారని, అక్కడి నుంచి జిల్లా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్‌ను ముఖ్యమంత్రి ప్రారంభిస్తారని, జిల్లా మహిళా సమాఖ్య భావన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారని, అనంతరం అప్పక్ పల్లి వద్ద గల మెడికల్ కళాశాలలో వంద పడకల ఎంసీ హెచ్ (మదర్ అండ్ చైల్డ్ హెల్త్) విభాగంతో పాటు నర్సింగ్ కళాశాల, ఇతర అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తారని, అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు శంకుస్థాపనల తర్వాత కళాశాల ముందు భాగంలో ఏర్పాటుచేసే పబ్లిక్ మీటింగ్ లో ముఖ్యమంత్రి పాల్గొంటారని, సాయంత్రం ముఖ్యమంత్రి హైదరాబాద్ బయలు దేరతారని తెలిపారు. ముఖ్యమంత్రి సింగారం చౌరస్తా నుంచి మెడికల్ కళాశాలలో అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాల ఏర్పాట్లను ఆయా శాఖల అధికారులు దగ్గరుండి పూర్తిచేయాలని కలెక్టర్ సూచించారు. సింగారం నుంచి అప్పక్ పల్లి వరకు రోడ్డుతో పాటు ఇరువైపులా స్థలాన్ని శుభ్రంగా మార్చాలని తెలిపారు. ముఖ్యమంత్రి తో పాటు కార్యక్రమంలో పాల్గొనే వీవీఐపీ లకు అన్ని వసతులను సమకూర్చాలని, మధ్యాహ్న భోజనం మెడికల్ కళాశాలలోనే ఏర్పాటు చేయాలని, భోజనాన్ని ఫుడ్ ఇన్స్పెక్టర్ పరిశీలించాలని సూచించారు. ముఖ్యమంత్రి నారాయణపేటకు చేరుకున్న మొదలు నుంచి తిరిగి వెళ్లే వరకు ఎక్కడ ఏ చిన్న పొరపాటు జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలనీ, ఎవరెవరికి ఏఏ బాధ్యతలు అప్పగించారో వారు సమన్వయంతో సమర్థవంతంగా నిర్వర్తించాలన్నారు. శాఖల వారీగా అధికారులకు కేటాయించిన విధులు బాధ్యతలను కలెక్టర్ చదివి వినిపించారు. పబ్లిక్ మీటింగ్ కు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. వేసవికాలం మొదలైందని, మీటింగ్ కు వచ్చే జనాలకు తాగునీటి వసతి పై ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు. డీఆర్డీఏ, టీజీ ఎమ్ ఐడీసీ, వైద్య ఆరోగ్యశాఖ, పోలీసు శాఖ, ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్ శాఖలకు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు ఉన్నాయని,

ఆయా శాఖల అధికారులు ప్రోటోకాల్ పాటించాలని సూచించారు. ఎస్పీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ పోలీసు శాఖ పరంగా ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను, ముఖ్యంగా పటిష్ట భద్రత ఏర్పాట్లను చేస్తామన్నారు. అంతకుముందు కలెక్టర్ సిక్తా పట్నాయక్ సింగారం చౌరస్తాలో గల పెట్రోల్ బంక్, జిల్లా మహిళా సమాఖ్య భవ న నిర్మాణ స్థలాన్ని, హెలీప్యాడ్ స్థలాన్ని పరిశీలించి అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను పర్యవేక్షించారు.

కార్యక్రమంలో ఆర్డీఓ రామ్ చందర్ నాయక్, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రామ్ కిషన్, టీజీఎమ్ఐడీసీ ఈఈ సురేందర్ రెడ్డి, ఎస్.ఈ జైపాల్ రెడ్డి,

ఆర్డీవో మేఘా గాంధీ, డీఎస్పీ నల్లపు లింగయ్య, ఆయా శాఖల జిల్లా అధికారులు, అన్ని మండలాల తహసీల్దార్‌లు తదితరులు పాల్గొన్నారు.

ఎంఎంపీటీఎఫ్ ప్రాజెక్ట్ అమలుకు సహకరిస్తాం : కలెక్టర్



నవతెలంగాణ - నారాయణపేట

మైగ్రేషన్ మల్టీ పార్ట్నర్ ట్రస్ట్ ఫండ్ (ఎంఎంపీటీఎఫ్) ప్రాజెక్ట్ విజయవంతంగా అమలు చేసేందుకు అవసరమైన పరిపాలనా సహాయాన్ని అందిస్తామని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. నారాయణపేట జిల్లాలో వలసల తగ్గింపు, బాధిత వలసదారులకు మద్దతు అందించేందుకు మైగ్రేషన్ మల్టీ పార్ట్నర్ ట్రస్ట్ ఫండ్ (ఎంఎంపీటీఎఫ్) సహాయంతో చేపట్టబోయే కార్యక్రమంపై మంగళవారం సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధ్యక్షత వహించారు. ఎఫ్ఏఓ (ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్) ఐఓఎం (ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ మైగ్రేషన్) ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ ప్రాజెక్ట్ కింద నారాయణపేట జిల్లా కోస్గి మండలంలోని చంద్ర వంచ, ముశ్రిఫ గ్రామాలు, గుండుమల్ మండలంలోని ముదిరెడ్డిపల్లి, అప్పాయి పల్లి గ్రామాలు ఎంపిక చేయబడ్డాయి. ఎఫ్ఏఓ , ఐఓఎం సంస్థలు నిర్వహించిన ప్రాథమిక సర్వే ఆధారంగా ఈ గ్రామాల్లో అధిక సంఖ్యలో వలసదారులు ఉన్నట్లు గుర్తించారు. ముఖ్యంగా మహిళల పై ఆధారపడిన కుటుం బాలను ప్రోత్సహించేందుకు, వలస వెళ్లి తిరిగి వచ్చిన వలస దారులకు జీవనోపాధిగా మేకల యూ నిట్లు పంపిణీ చేయాలని నిర్ణయించారు. ఈ ప్రాజెక్ట్ అమలులో వ్యవసాయం, పశు వైద్యం, కార్మిక శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ వంటి విభాగాల నుంచి అవసరమైన సూచనలు తీసు కోబడ్డాయి. ఈ సందర్భంగా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ప్రాజెక్ట్ విజయవంతంగా అమలు చేసేందుకు అవసరమైన అన్ని పరిపాలనా సహాయాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ఎఫ్ఏఓ నుంచి శాలిని,ఐఓఎం నుంచి అమిత్, జిల్లా వ్యవసాయ అధికారి డీఎఓ జాన్ సుధాకర్, పశువైద్య అధికా రులు, కోస్గి, గుండు మల్ మండల వ్యవసాయ అధికారులు, జిల్లా కార్మిక అధికారి, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి, వసన్ ఎన్‌జీఓ, సీఎస్ఏ, ఎన్‌జీఓ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి..

మాలల తరపున పోరాటం చేస్తా

- రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ హనుమంతు



నవ తెలంగాణ - ఊట్కూర్

మాలల సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తానని జాతీయ మాలల ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గ్యాంగ్ హనుమంతు పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయనకు ఘనంగా స్వాగతం పలికి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాలల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ ఎమ్మెల్యే వివేక్ సహకారంతో అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామన్నారు. మాలలకు ఏమైనా సమస్య వస్తే తన దృష్టికి తీసుకొస్తే సమస్య పరిష్కారానికి తనవంతు కృషి చేయడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న వర్గీకరణ విషయంలో మాలలకు తీరని అన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు . 2011 సెన్సెస్ ప్రకారం కాకుండా ప్రస్తుతం మాలల జనాభాను లెక్కించాలని డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగం ప్రకారం.. పార్లమెంటులో ఎస్సీ వర్గీకరణ బిల్లు చేస్తే సహకరిస్తామన్నారు. దొడ్డి దారిన ఎస్సీలను అణచివేతకు గురిచేయాలని చూస్తున్న ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం మాలలకు ఎంతైనా ఉందన్నారు. రాబోయే కాలంలో ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. మాలల హక్కులు సాధించేవరకు పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా అధ్యక్షులు మద్దెల్ బీడు హనుమంతు, జిల్లా కార్యదర్శి బీ. రాములు మండల మాలలు ఐక్యవేదిక అధ్యక్షుడు మాల కిష్టయ్య, భానుచందర్, మహేష్ శారద పద్మమ్మ అనంతమ్మ విజయలక్ష్మి కౌశిక్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఊర లక్ష్మమ్మ జాతర



నవ తెలంగాణ - ఊట్కూర్

ఊట్కూర్ మండల కేంద్రంలోని ఊర లక్ష్మమ్మ జాతరను మంగళవారం ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా భక్తులు దేవాలయం వరకు బోనాలతో వెళ్లి ఊర లక్ష్మమ్మకు సమర్పించి తమ తమ మొక్కు బడులను చెల్లించుకున్నారు. జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవడం జరిగిందని పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

బాధిత మహిళలకు రక్షణ ' భరోసా సెంటర్'

- కలెక్టర్ సిక్త పట్నాయక్, ఎస్పీ యోగేష్ గౌతమ్





నవ తెలంగాణ - నారాయణపేట

జిల్లా కేంద్రంలోని గాయత్రి నగర్ కాలనీలో జిల్లాలోని బాధిత మహిళలు లేదా బాలికలకు వైద్యం, కౌన్సెలింగ్, అన్ని రకాల సేవలు అందించడంతో పాటు వారికీ పోలీస్ అండగా ఉంటుందనే మనో ధైర్యం కల్పించడం కోసం ఏర్పాటు చేసిన భరోసా సెంటర్‌ను ప్రారంభించి సంవత్సర కాలం పూర్తి అవుతున్న సందర్భంగా వార్షికోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎస్పీ యోగేష్ గౌతమ్ హాజరయ్యారు. వారికి భరోసా సెంటర్ పనితీరుపై వివరించి సంవత్సర కాలంలో భరోసా సెంటర్లో మొత్తం 71 కేసులు నమోదు కాగా ఫోక్సో గ్రేవ్ 5, నాన్ గ్రేవ్ 9, రేప్ కేసులు 11 నమోదు చేసి కౌన్సెలింగ్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ , జ్యోతి ప్రజ్వలన చేసి, కేక్ కోసి భరోసా సెంటర్ టీమ్ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నారాయణపేట జిల్లాలోని బాధిత మహిళలకు, అమ్మాయిలకు అండగా ఉంటూ వారికి నిరంతరం రక్షణ కల్పిం చాలని, బాధితులకు న్యాయపరమైన సూచనలు, కౌన్సిలింగ్ అందించి వీటితో పాటు భరోసా సెంటర్లు బాధితులకు నైపుణ్యాలను నేర్పించి వారికి సమాజంలో ఉన్నతంగా జీవించేలా దోహద పడేలా చూడాలని భరోసా సెంటర్ టీం సభ్యులకు సూచించారు. ఎస్పీ మాట్లాడుతూ భరోసా కేంద్రం ద్వారా బాధిత మహిళలకు, బాలికలకు న్యాయం జరిగేలా చూడటం జరుగుతుందని భరోసా సహాయ కేంద్రాలు సమగ్రమైన సహాయాన్ని అందిం చడానికి, ఆపదకులోనైన వారికి పోలీస్ స్టేషన్లకు, ఆసు పత్రులకు దూరంగా సురక్షితమైన వాతావరణంలో చేయూత అందించడానికి ఏర్పాటు చేయ బడ్డా యన్నారు. హింస, లైంగిక వేధింపులకు గురైన పిల్లలు, స్త్రీలు మరల ఇటువంటి వాటి బారిన పడకుండా చూడడమే భరోసా సెంటర్ ముఖ్య లక్ష్యం అన్నారు. లైంగిక వేధింపులకు గురైన బాధిత మహిళలకు లేదా బాలికలకు సంబంధించిన కేసు పోలీస్ స్టేషన్‌లో నమోదు కాబడిన సమయం నుంచి బాధితులకు అండగా ఉంటూ వారి మానసిక పరిస్థితిపై తెలుసు కుంటూ వారికి భరోసా కల్పిస్తూ భరోసా సెంటర్ల పై అవగాహన కల్పిస్తూ ఉండాలని భరోసా సెంటర్ సిబ్బందిని ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో భరోసా డీఎస్పీ ఎన్.లింగయ్య, సీఐలు శివ శంకర్, రామ్ లాల్, ఎస్ఐ వెంకటేశ్వర్లు, డీపీఆర్ఓ రషీద్, భరోసా సెంటర్ ఇన్‌చార్జ్ ఎస్ఐ సునిత, కో ఆర్డినేటర్ ప్రమీల, దేవి, డీసీపీయూ తిరుపతయ్య, చైల్డ్ లైన్ నరసింహులు, సఖి సెంటర్ రమాదేవి, కవిత, సీడబ్ల్యూసీ కమల నరేష్ పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య పరిరక్షణకు పోరాడుదాం

- సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. కృష్ణ





నవ తెలంగాణ - ఊట్కూర్

లౌకికవాదం ఫెడరలిజం ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాడుదాం అని సీపీఐ (ఎం ఎల్) మాస్ లైన్ ప్రజా పంథా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం. కృష్ణ కార్యదర్శి రాములు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని బిజ్వార్ గ్రామ శ్రామిక భవన్ లో మక్తల్ డివిజన్ స్థాయి జనరల్ బాడీ సమావేశం డివిజన్ కార్యదర్శి సలీమ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథి హాజరై మాట్లాడుతూ ఇటీవల కేంద్ర ప్రభుత్వం దేశ ప్రజలకు అందించిన బడ్జెట్‌లో పేదలు, రైతు కూలీలు , కార్మికులకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. వ్యవస్థీకృత , అసంఘటిత రంగాల్లో శ్రమించే కార్మికుల కోసం ఏమి లేదన్నారు. పేదలు, చిన్న సన్నకారు రైతులకు ఎలాంటి ప్రయోజనాలు చేకూరలేదన్నారు . స్కీమ్ వర్కర్లు , ఆశా వర్కర్లు అంగన్వాడీ, ఉపాధి హామీ,మధ్యాహ్న భోజన కార్మికులు పేద మధ్యతరగతి వర్గాలు అధికంగా ఉండే ఎస్సీ ఎస్టీ ఓబీసీ వర్గాలకు వ్యతిరేకమైనదిగా పేర్కొన్నారు. 2025 -26 దేశ బడ్జెట్ మన పత్రిక ధనికులకు ఆదాయం తెచ్చిపెట్టేదిగా సంపన్నులను బిలినియర్లుగా మార్చే విధంగా ఉందన్నారు. ఈ సంవత్సరం బడ్జెట్ విదేశీ , స్వదేశీ కార్పొరేట్లకు పెట్టుబడిదారీ భూస్వాములకే అత్యంత ప్రాధాన్యతనిచ్చిందన్నారు. అన్నదాతకు కనీస మద్దతు ధర ఇవ్వడానికి మోడీ నిరాకరణ రుజువైందన్నారు. దేశంలో ఒకే రాష్ట్రంగా ఉన్న బీహార్‌కు బడ్జెట్లో ఉదారంగ కేటాయించడం ఏమిటని ప్రశ్నించారు. ఇది ఫెడరలేజానికి గట్టి దెబ్బ ఫాసిస్టు ఆధిపత్య శక్తులు రాజ్యాంగ హక్కులను కాల రాస్తున్నాయని ఆరోపించారు. ప్రజాస్వామిక విలువలకు తిలోదకాలు ఇచ్చారన్నారు. సామ్రాజ్యవాద దేశమైన అమెరికా పౌరులను సంకెళ్లు వేసి తీసుకొచ్చి వదిలివేయడం చూస్తుంటే అవమాన కరమైన దుస్థితి భారతదేశంలో నెలకొన్నదన్నారు. శ్రామిక వర్గ ప్రజలు కార్మిక వర్గం రైతులు సామాజిక అణగారిన దోపిడీకి గురవుతున్న తమ హక్కుల కోసం లౌకిక సార్వభౌమాధికార మైనార్టీలపై జరుగుతున్న హింస దాడులను నిరసించాలన్నారు. హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. నిత్యావసర సరుకుల ధరలు దిన దినంగా పెరిగిపోతున్న నియంత్రణ కరువైందన్నారు. రూపాయి విలువ పడిపోయి కొనుగోలు శక్తి తగ్గిపోయిందన్నారు. సమస్యలు కూడు ,గూడు, విద్య , వైద్యం , ఉపాధి మౌలిక మార్పు జరగటం లేదన్నారు. మెరుగైన జీవన ప్రమాణాలపై సామాన్య ప్రజలు, శ్రామికులు , రైతులు కార్మికవర్గం పోరాడాలన్నారు. 2025 ఫిబ్రవరి 28న దేశ రాజధాని ఢిల్లీలో జాతీయ సదస్సు జరుగుతున్నందున అన్ని వర్గాల ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీఎల్పీ నాయకులు అడ్వకేట్ కాశేశ్వర్, టీయూసీఐ జిల్లా అధ్యక్షులు కిరణ్ , ఏఐయూకేఎస్ జిల్లా అధ్యక్షులు భగవంతు, ఉపాధ్యక్షులు వెంకట్ రెడ్డి, ఏఐకేఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎల్కోటి చెన్నప్ప , పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి అజయ్ , రాష్ట్ర సహాయ కార్యదర్శి సంధ్యా , పార్టీ మండల కార్యదర్శి పీ. రామాంజనేయులు, రైతు సంఘం నాయకులు జి కృష్ణయ్య , వై రాజు, చంద్రములు, పీ వై ఎల్ నాయకులు గోవర్ధన్ రెడ్డి, ఆనంద్ , రాజు, కృష్ణ , పి తిమ్మప్ప, పద్మ డివిజన్‌లోని ఏడు మండలాల ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వ లక్ష్యాలను ..

కట్టుదిట్టంగా అమలు చేయాలి

- రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రభుత్వ లక్ష్యాలను అధికారులు కట్టుదిట్టంగా అమలు చేయాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. మంగళవారం రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతికుమారి ప్రభుత్వ కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. తాగు నీటి సరఫరా, రబీ పంటలకు సాగు నీరు, డిమాండ్ కు అనుగుణంగా విద్యుత్ సరఫరా, రేషన్ కార్డుల దరఖాస్తుల ధ్రువీకరణ, రైతు భరోసా పథకాల అమలుపై ముఖ్య కార్యదర్శి సుదీర్ఘంగా చర్చించి కలెక్టర్లకు పలు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, విద్యుత్ డిమాండ్ కు అనుగుణంగా సరఫరా చేసే విధంగా ఏర్పాట్లు చేపట్టడం జరిగిందని సీఎస్ తెలిపారు. వ్యవసాయం, గృహాలు, ఆసుపత్రులు, పరిశ్రమలకు నిరంతరాయ విద్యుత్ సరఫరా కొనసాగాలని, అవసరమైన మేర విద్యుత్తు అందుబాటులో ఉన్నందున ఎక్కడ ఎటువంటి లోటు రావడానికి వీలు లేదని ఆమె పేర్కొన్నారు. విద్యుత్ సరఫరా అంశంలో స్థానికంగా ఏవైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే పరిష్కరించాలని, డిమాండ్ మేరకు విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకుని రావాలని సి.ఎస్ కలెక్టర్లకు సూచించారు. మిషన్ భగీరథ, పట్టణాలలో అమృత్ క్రింద చేపట్టిన త్రాగు నీటి స్కీం, ఇతర త్రాగు నీటి స్కీంలకు, ఆసుపత్రులకు, వ్యవసాయ ఫీడర్లకు నిరంతరాయ సరఫరా ఉండే విధంగా ప్రత్యేకంగా పరిరక్షించాలని అన్నారు. జిల్లా కలెక్టర్లు తమ పరిధి లోని సబ్ స్టేషన్లను ఆకస్మిక తనిఖీ చేస్తూ, అక్కడ పరిస్థితులను పరిశీలిస్తూ ఉండాలని సి ఎస్ అన్నారు. వ్యవసాయ యోగ్యమైన భూమికి రైతు భరోసా పథకం అమలుకు ప్రభుత్వం నిర్ణయించిందని, ఇప్పటి వరకు 3 ఎకరాల వరకు రైతులకు ఎకరానికి రూ. 12 వేల చొప్పున పెట్టుబడి సహాయం అందిందని, 63 శాతం పట్టాదారులు సహాయం పొందారని అన్నారు. రైతు భరోసా పోర్టర్ లో మిగిలిన వ్యవసాయ భూముల నమోదు ప్రక్రియను జిల్లా కలెక్టర్లు 5 రోజులలో పూర్తి చేయాలని అన్నారు. రైతు భరోసా పై వచ్చే ఫిర్యాదులను పరిష్కరించేందుకు ఆయా మండలాల వ్యవసాయ అధికారులు వ్యవసాయ విస్తరణ అధికారులు పరిశీలించి వాటిని పరిష్కారానికి చర్యలు చేప ట్టాలని సీఎస్ పేర్కొన్నారు. యాసంగి పంటకు అవసరమైన ఎరువులు సంపూ ర్ణంగా అందుబాటులో ఉండే విధంగా కలెక్టర్లు పర్యవేక్షించాలని అన్నారు. యాసంగి సాగుకు అవసరమైన నీటి సరఫరాపై ఆన్, ఆఫ్ విధానంలో చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని, నిర్దిష్ట ప్రణాళిక ప్రకారం సాగు నీరు రైతులకు అందాలని, ప్రతి నీటి చుక్కను వినియో గించుకోవాలని అన్నారు. వేసవిలో తాగునీటి సరఫరాపై ఆమె మాట్లా డుతూ రాబోయే వేసవి కాలంలో త్రాగునీటి ఇబ్బందులు ఎట్టి పరిస్థితుల్లో రావద్దని అన్నారు. మిషన్ భగీరథ గ్రిడ్ నీటి సరఫరా కోసం సోర్స్ వద్ద అవసరమైన నీటి నిల్వలు ఉండేలా నీటి పారుదల శాఖ అధికారులతో సమన్వయం చేసు కుంటూ చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇబ్బందులు ఉన్న గ్రామాలలో మిషన్ భగీరథ ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అన్నారు. జిల్లాలో నీటి సమస్యలు ఉన్న ప్రాంతాలను ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. పాత హ్యాండ్ పంపులు మోటార్లను వినియోగించుకొని నీటి సరఫరా అందించారన్నారు. రేషన్ కార్డు వెరిఫికేషన్ వేగవంతంగా పూర్తి చేయాలని ప్రజా పాలన అర్జీలు, గ్రామ సభలలో వచ్చిన దరఖాస్తులు, మీసేవ కేంద్రాల ద్వారా వచ్చిన దరఖా స్తులు అన్నింటిని పరిశీలించి రేషన్ కార్డులు జారీ ప్రక్రియ వేగవంతం చేయా లని అన్నారు. రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న ప్రజలు మరొకసారి మీసేవ కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని, ఆ దిశగా ప్రజలకు అవగాహన కల్పించాలని సిఎస్ తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అర్హులైన అందరికీ రేషన్ కార్డులు అందేలా చూడాలని సిఎస్ తెలిపారు. జిల్లాలలో ఉన్న రెసిడెన్షియల్ పాఠశాలలో సంక్షేమ హాస్టల్స్, కస్తూ ర్బా గాంధీ విద్యాలయాలను నిరంతరం తనిఖీ చేస్తూ అక్కడ విద్యార్థులకు అవసరమైన వసతులు ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలలో తనిఖీలలో ఎదురయ్యే అనుభవాల పై నివేదిక అందించాలని సి ఎస్ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ సంతోష్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని హ్యాబిటేషన్లకు మిషన్ భగీరథ, అమృత పథకం ద్వారా మున్సిపల్ పరిధిలో నీటి సరఫరాకు జిల్లాలో ఎలాంటి ఇబ్బందులు లేవని తెలిపారు. వేసవిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలలో భాగంగా పాత చేతి పంపులు, మోటార్లను బాగు చేయించి నీటి సరఫరాలో అంతరాయం కలగ కుండా చూస్తామన్నారు. రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులను క్షేత స్థాయిలో వెరిఫికేషన్ గావించి అర్హులైన లబ్ధిదారులకు కార్డుల పంపిణీకి తక్షణ చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో విద్యుత్ శాఖ ఎస్ ఇ తిరుపతి రావు, ఇరిగేషన్ ఈ ఈ రహిముద్దీన్, జిల్లా ఇరిగేషన్ అధికారి శ్రీనివాస్, వ్యవసాయ శాఖ అధికారి సక్రియ నాయక్, పౌర సరఫరాల అధికారి స్వామి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ, పరిషత్ ఎన్నికలపై సందిగ్ధం

- ఆశావహుల్లో నిరాశ.!

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

పంచాయతీ, పరిషత్ ఎన్నికల్లో పోటీ చేయాలనుకున్న ఆశావహుల ఆశలపై కాంగ్రెస్ సర్కార్ నీళ్లు చల్లినట్లయ్యింది. స్థానిక ఎన్నికల నిర్వహణకు అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఫిబ్రవరి 15వ తేదీలోపు ఎంపీటీసీ, జడ్పీటీసీ, ఆ తర్వాత గ్రామ పంచాయతీ ఎన్నికలకు నోటిఫికేషన్ వస్తుందని అంతా భావించారు.అయితే కుల గణనలో పాల్గొనని వారి కోసం ఈ నెల 16 నుంచి 28 వరకు రీ సర్వే నిర్వహిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. చివరకు మరోసారి కుల గణన చేపట్టడంతో పాటు బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాకే ఎన్నికలు నిర్వహిస్తామని ప్రభుత్వం ప్రకటించడంతో ఇక ఇప్పట్లో ఎన్నికలు జరగవని తేలిపోయింది. ఓ వైపు కుల గణన, మరో వైపు మార్చిలో పది, ఇంటర్ పరీక్షలు ఇలా సుమారు మూడు నెలలకు పైగా సమయం తీసుకునే అవకాశం ఉండటంతో ఎన్నికల వేడి తగ్గిపోయింది.

రిజర్వేషన్ల కోసం ఎదురుచూపులు..

స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ప్రభుత్వం కులగణన చేపట్టింది. గతంలో సర్వేలో పాల్గొనని వారి కోసం ప్రభుత్వం మరో అవకాశం కల్పించింది. ఈ నెల 16 నుంచి 28 వరకు సర్వే చేపడుతోంది. కుల గణన సర్వే నివేదిక ఆధారంగా రిజర్వేషన్లు ఖరారు చేయనుండటంతో ఆశావహుల్లో రిజర్వేషన్లపై ఉత్కంఠ నెలకొంది. పంచాయతీ, పరిషత్ ఎన్నికల్లో తాము బరిలో ఉంటామని చెబుతూ ప్రజల మద్దతు కూడగట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. అంతేకాదు ఇప్పటికే పల్లెల్లో జోరుగా విందు కార్యక్రమాలు చేపడుతూ జోరుగా ఖర్చు పెడుతున్నారు.

సైబర్ క్రైమ్‌లో డబ్బులు పోగొట్టుకున్న..

6గురు బాధితులకు రూ.30,130 రీఫండ్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

సైబర్ క్రైమ్ కు గురై రూ.33,030 డబ్బులు పోగొట్టుకున్న (గట్టు పోలీస్ స్టేషన్ పరిధిలో-1, గద్వాల టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో - 5 గురు) బాధితులకు ఎస్పీ టీ శ్రీనివాస రావు ఆదేశాల మేరకు.. గద్వాల్ టౌన్ ఎస్ఐ కళ్యాణ్ కుమార్ రిఫండ్ ఆర్డర్ కాపీలను అందజేరు.సైబర్ నేరాలకు గురైన బాధితులు వెంటనే 1930 కు లేదా సంబంధిత లోకల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చెయ్యడం ద్వారా ఆయా పోలీస్ స్టేషన్ లలో ఉన్నా సైబర్ వారియర్స్, జిల్లా సైబర్ క్రైమ్ బ్యూరో వారు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని బాదితుల డబ్బును సంబంధిత బ్యాంక్ అకౌంట్ లలో అమౌంట్ ను ఫ్రీజ్ చేసి మంగళవారం గద్వాల జిల్లా డీఎల్ఎస్ఏ కోర్టు గౌరవ జడ్జీ గంట కవిత ద్వారా రూ.30,130 లకు సంబంధించిన రిఫండ్ ఆర్డర్స్ తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎవరైనా సైబర్ నేరాల గురైతే వెంటనే హెల్ప్ లైన్ నెంబర్ 1930 లేదా సంబంధిత పోలీస్ స్టేషన్ లో 24 గంటల లోపు పిర్యాదు చేస్తే పోగొట్టుకున్న అమౌంట్ తిరిగి పొందేందుకు కృషి చేస్తామన్నారు.

విద్యుత్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని

మంత్రికి వినతి



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ఐ ఎన్‌టీయూసీ 327 యూనియన్ తరపున ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ని మంగళవారం హైదరాబాదులోని రవీంద్ర భారతిలో కలిసి వినతిపత్రం అందజేశారు. విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ముఖ్యంగా ఆర్టిజన్ సమస్యలపై వారితో చర్చించినప్పుడు ముఖ్యమంత్రితో మాట్లాడి మీ సమస్యల పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. అనంతరం 2025 యూనియన్ నూతన డైరీని మంత్రికి అందజేశారు. ఈ కార్యక్రమంలో 327 యూనియన్ సెక్రెటరీ జనరల్ ఈ శ్రీధర్, గద్వాల్ డివిజన్ సెక్రెటరీ సంధ్య అశోక్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను..

పారదర్శకంగా అమలు చేయాలి : కలెక్టర్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేసేందుకు క్షేత్రస్థాయిలో పొందిన శిక్షణ అనుభవాన్ని సక్రమంగా ఉపయోగించుకోవాలన్నీ కలెక్టర్ బీ.ఎం సంతోష్ కేంద్ర సచివాలయ సేవల సెక్షన్ అధికారులకు సూచించారు. మంగళవారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్‌లో (ఎంసీఆర్‌హెచ్ఆర్‌డీ) ఇనిస్టిట్యూట్ 139వ స్థాయి -డి శిక్షణా కార్యక్రమంలో భాగంగా కేంద్ర సచివాలయ సేవల సెక్షన్ ఆఫీసర్ల 16 మంది బృందంతో శిక్షణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల క్రియాశీల అమలుతోనే ప్రజలకు నిజమైన లబ్ధి కలుగుతుందని పేర్కొన్నారు. ప్రతి పథకం లక్ష్యం, ఆచరణ విధానం, క్షేత్రస్థాయిలో దాని ప్రభావాన్ని సరిగ్గా అర్థం చేసుకోవడమే ప్రభుత్వ పాలనలో పారదర్శకతను, సమర్థతను పెంచుతుందని అన్నారు. శిక్షణలో భాగంగా అధికారులు మల్దకల్ మండలంలోని శేషంపల్లి గ్రామం, గద్వాల మండలంలోని కొత్తపల్లి గ్రామం, ధరూర్ మండలంలోని జంపల్లి గ్రామం, కేటీదొడ్డి మండలంలోని మైలగడ్డ గ్రామం, గద్వాల మున్సిపాలిటీ వంటి ప్రాంతాలను సందర్శించి పథకాల అమలుతీరును పరిశీలించారని, ఆయా పథకాల ప్రభావాన్ని క్షేత్ర స్థాయిలో ప్రజల అభిప్రాయాల ఆధారంగా అర్థం చేసుకున్నారని వివరించారు. వ్యవసాయం, డీ.ఆర్.డీ.ఓ, మిషన్ భగీరథ, జెన్కో, జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్, స్వచ్ఛ భారత్, చేయూత పింఛన్లు తదితర ప్రభుత్వ పథకాలపై విశ్లేషణ చేపట్టారని తెలిపారు. కలెక్టర్ అధికారులను తమ అనుభ వాలను పంచుకోవాలని తెలిపారు. అధికారులు పథకాల అమలు తీరును దగ్గరగా పరిశీలించడం, క్షేత్రస్థాయిలో ప్రజలకు అవి ఎలా ప్రయోజనకరంగా ఉంటాయో అర్థం చేసుకోవడం చాలా విలువైన అనుభవమైందని అన్నారు. ఈ పర్యటన భవిష్యత్‌లో కొత్త విధానాలను అమలు చేయడంలో ఉపయోగపడుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలవుతున్నాయని అభిప్రాయపడినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రమేష్ బాబు, కేంద్ర సచివాలయ సేవల సెక్షన్ ఆఫీసర్లు తదితరలు పాల్గొన్నారు.



కేంద్రబడ్జెట్‌ను సవరించేవరకు పోరాడుతాం

- వామపక్ష నాయకులు



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

కార్పొరేట్ అనుకూల విధానాలను అనుసరిస్తున్న కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం ప్రవేశపెట్టిన బడ్జెట్ ను వెంటనే సవరించాలని, బడ్జెట్‌ను సవరించేంతవరకు వామపక్ష పార్టీలు, ప్రజల పక్షాన పోరాడతామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ. వెంకటస్వామి, సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఆశన్న అన్నారు. వామపక్ష పార్టీల రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు.. మంగళవారం జిల్లా కేంద్రంలో పాత బస్టాండ్‌లోని వైఎస్సార్ చౌరస్తా వద్ద సీపీఐ(ఎం) , సీపీఐ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఉప్పేర్ నరసింహ సభాధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వామపక్ష పార్టీల నాయ కులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులు పెట్టుబడిదారులపై విధించే పన్ను ను 22 శాతం నుంచి 15 శాతానికి తగ్గిం చారని,పేద, మధ్య తరగతి ప్రజలు ఉపయోగించే వస్తువులపై విపరీతమైన పన్నులు విధిస్తున్నారని విమర్శించారు. సంపద సృష్టికర్తలైన ప్రజలు, రైతులు, కార్మికులను పట్టించుకోకుండా కార్పొరేట్ శక్తులకు కేంద్రం ఊడిగం చేస్తున్నదని విమర్శి ంచారు. పేద ప్రజల ద్వారా ఆదాయాన్ని పొంది వారి కోసం ఖర్చు చేయకుండా బడా కార్పొరేట్ శక్తులు పెట్టు బడిదారీలకు రాయితీలు ఇస్తూ దేశాన్ని దోచుకుంటున్నారని విమర్శించారు. దేశ ఆర్థిక అభివృద్ధి ముందుకు వెళ్లాలంటే ప్రజల కొనుగోలు శక్తి పెరగాలని, కొనుగోలు శక్తి పెరగాలంటే ప్రజలకు ఉపాధి కల్పించాలని ఆ దిశగా బడ్జెట్‌లో ఎలాంటి ప్రాతిపాదనలు లేవని విమర్శించారు. ప్రజలకు ఉపాధి కల్పించకుండా దేశ ఆర్థిక అభివృద్ధి ఎలా సాధ్యమని ప్రశ్నించారు. ప్రపంచంలో అభివృద్ధి చెందిన దేశాలలో ధనికులపై వారసత్వ పన్నును విధిస్తున్నారని, మన దేశంలో ఎందుకు విధించడం లేదని ప్రశ్నించారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజల ఉపాధిని పెంచే ఉపాధి హామీ పథకానికి మాత్రం నిధులలో కోతలు విధిస్తున్నారని అన్నారు. కార్పొరేట్ అనుకూల ఈ బడ్జెట్‌ను సవరించి విద్యా, వైద్యం గ్రామీణ ఉపాధి హామీ తదితర సంక్షేమ రంగాలకు నిధుల కేటాయింపు పెంచేంతవరకు వామపక్ష పార్టీలుగా ప్రజలకు అండగా నిలిచి పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) , సీపీఐ నాయకులు వీవీ నరసింహ, ఎల్కూర్ రంగన్న , వెంకట్రామిరెడ్డి, చిన్న మస్తాన్ , పవన్, భీముడు, రామాంజనేయులు , నరేష్ , మహేష్ , రంగన్న, నరసింహ తదితరులు పాల్గొన్నారు

కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు



జోగులాంబ గద్వాల :

ఎర్రవల్లిలోని తన వ్యవసాయ క్షేత్రంలో కేసీఆర్‌ను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డా. కురువ విజయ్ కుమార్ మంగళవారం కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మాజీ సీఎం కేసీఆర్ ఆయురా రోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించి తెలంగాణ ప్రజలకు సేవచేయాలని ఆయన కోరారు.

కేటీదొడ్డి తహసీల్దార్‌గా హరికృష్ణ

నవతెలంగాణ - ధరూరు



జోగులాంబ గద్వాల జిల్లా లోని కేటీదొడ్డి మండలంలో మంగళవారం నూతన తహసీ ల్దార్‌గా హరికృష్ణ బాధ్య తలు చేపట్టారు. ఈ సంద ర్భంగా జోగులాబ జిల్లాలోని గతి సంవ త్సరాల నుంచి ధ రూరు రెండు సంవత్సరాలు ముందకల్లు సంవత్స రంలో ఉండవల్లి బాధ్యతలు నిర్వహిస్తున్న తరుణంలో హరికృష్ణ తహసీల్దార్ మంగళవారం కేటీదొడ్డి మండలంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డీటీ శివ శంకర్ , సీనియర్ అసిస్టెంట్ వెంకటే శ్వర రెడ్డి , ఆర్ఐ దేవేందర్ రెడ్డి , ఆపరేటర్లు లక్ష్మన్న , నవీన్ , తహసీల్దార్ కార్యా లయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హరితహారం మొక్కలు అగ్నికి ఆహుతి ..?



నవ తెలంగాణ - ఊట్కూర్

రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలలో ప్రధాన రహదారి ఇరువైపున అలాగే గ్రామాలలో అంతర్గత రోడ్ల ఇరువైపున మొక్కలు పెంచడంతో పల్లెలు పచ్చద నంతో కళకళలాడుతాయని, మరోపక్క కాలుష్య నివారణకు ఎంతో ఉపయో గకరంగా మొక్కలు ఉంటాయని భావించి ప్రతి సంవత్సరం హరితహారం లో భాగంగా వన మహోత్సవం నిర్వహిస్తుంది.ఇందులో భాగంగా ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేసి ప్రతి గ్రామ పంచాయతీలలో నర్స రీ ఏర్పాటు చేసి , విత్తనాలు విత్తి, మొక్కలు పెంచి, పెంచిన మొక్కలను గ్రామాల్లోని ప్రధాన రహదారులు , అంతర్గత రహదారుల ఇరువైపున తదితర ప్రాంతాలలో మొక్కలను నాటే కార్యక్రమాన్ని చేపట్టింది. నాటిన మొక్కలు కొన్ని రోజుల వరకు సంబంధిత అధికారులు పర్యవేక్షించారు. ఆ తర్వాత మొక్కలను పట్టించుకోవటంతో నే రోడ్ల ఇరువైపున నాటిన కొన్ని మొక్కలు అగ్నికి ఆహుతి అయిపోతున్నాయని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులు నిర్లక్ష్యంతో మండలంలో ఏపుగా పెరిగిన మొక్కలు కాలి పోయే పరిస్థితి ఏర్పడిందని మండల ప్రజలు ఆరోపి స్తున్నారు. మండలంలోని కొల్లూర్ గేటు నుంచి ఊట్కూర్ సమీపం వరకు అక్కడక్కడ. అలాగే తిప్రస్‌పల్లి, చిన్న పొర్ల గ్రామానికి వెళ్లే రహదారికి రోడ్డు పక్కన కొంత ప్రాంతంలో మంటలు వ్యాపించడంతో హరితహారంలో నాటిన మొక్కలు కాలిపోయాయని, ఓబ్లాపూర్ గ్రామం నుంచి నారాయణపేటకు వెళ్లే రహదారి పక్కన మంటల్లో పెరిగిన కొన్ని మొక్కలు కాలి పోయాయి ఊట్కూర్ నుంచి ఓ బ్లా పూర్ రోడ్ వై పు మో గ్దుంపూర్ నుంచి బిజ్వా ర్ గ్రామానికి వెళ్లే రహదారి పక్కన పెరిగిన మొక్కలపై సంబంధిత అధికారులు సిబ్బంది దృష్టి నమమాత్రంగా ఉండడంతోనే పెరిగిన మొక్కలు కాలిపోతున్నాయని ప్రజలు విమర్శిస్తున్నారు. సంబంధిత అధికారులు తాము మొక్కలు నాటామా మొక్కలు నాటించమా వదిలేసామా అనే రీతిలో ఉన్నారనే విమర్శలు లేకపోలేదు. లక్షల రూపాయలు వెచ్చించి లక్షలాది మొక్కలు నాటి వాటిని పూర్తిస్థాయిలో పెరిగే వరకు పూర్తిస్థాయిలో అలానా.. పాలానా చూడక పోవడంతోనే మొక్కలు కాలి పోయే సంఘటనలు చోటుచేసుకుంటున్నాయని మండల ప్రజలు అభిప్రా యం వ్యక్తం చేస్తున్నారు.ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి మొక్కలు వాడి, కాలి పోకుండా చూడాలని, మొక్కలు కాలిపోతే జరిగే నష్టాలపై మొక్కలు పెరిగితే జరిగే లాభాల గురించి గ్రామ స్థాయిలో అవగాహన కల్పించాల్సిన అవసరం అధికారులపై ఎంతైనా ఉందని మండల ప్రజలు పేర్కొంటున్నారు. అధికారులు, పాలకులు లక్షలాది రూపాయలు ఖర్చు చేసి నాటిన మొక్కలు బాగా పెరిగేవిధంగా అలాగే మంటల్లో కాలి పోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవలసిన బాధ్యత అధికారులపై ఎంతైనా ఉందని మండల ప్రజలు కోరుతున్నారు.

రైతుదీక్షకు తరలిన బీఆర్ఎస్ నాయకులు



నవ తెలంగాణ - వెల్దండ/తిమ్మాజిపేట

రంగారెడ్డి జిల్లా ఆమనగలు పట్టణ కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన రైతు దీక్ష బహిరంగ సభకు వెల్దండ మండల నాయకులు బైక్ ర్యాలీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తూ పబ్బం గడుపుతుందని నాయకులు పేర్కొన్నారు. రైతుల సంక్షేమం కోసం అనేక హామీలను ఇచ్చి అధికార చేపట్టిన తర్వాత హామీలను తుంగలో తొక్కడం ఎంతవరకు సమంజసం మని అన్నారు. అలాగే తిమ్మాజిపేట మండల నుంచి మంగళవారం భా రీగా తరలి వెళ్లారు. మండలంలోని ప్రతి గ్రామం నుంచి మండల కేంద్రానికి చేరుకొని అక్కడి నుండి ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. ఆయా కార్యక్రమాల్లో బీఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపీపీ పుట్టారామిరెడ్డి , నాయకులు చంద్రమోహన్ రెడ్డి, జంగయ్య, శేఖర్ ముదిరాజ్, మధుసూదన్ రెడ్డి, నిరంజన్, ఆనంద్, యాదగిరి, రవి, నరసింహ, తిమ్మాజిపేట మండల అధ్యక్షులు జోగు ప్రదీప్ మాజీ ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి మాజీ సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు వేణుగోపాల్ గౌడ్ స్వామి జైపాల్ రెడ్డి అయూబ్ ఖాన్ కొత్త వెంకటేష్ కాళ్ళ రాజు ప్రశాంత్ రమాకాంత్ తదితరులు ఉన్నారు.



ప్రజాసేవకే అంకితం..

- మైనార్టీ నాయకులు అబ్దుల్ మునీర్



నవ తెలంగాణ - ఊట్కూర్

ఆపదలో ఉన్నవారికి ఏ సమయంలోనైనా సేవ చేసేందుకు తనవంతు కృషి చేయడంతో పాటు ప్రజలకు సహకారం అందించేందుకు తన జీవితం అంకితమని ఊట్కూర్ మండల మైనార్టీ నాయకులు అబ్దుల్ మునీర్ అన్నారు. మంగళవారం ఆయన నవ తెలంగాణతో మాట్లాడుతూ తాను ఎల్లప్పుడూ పేద , బడుగు, బలహీన వర్గాల ప్రజల కోసం పనిచేయటం జరుగుతుందన్నారు. ప్రజా సేవ చేయడంలో తనకు సంతోషం కలుగు తుందన్నారు. గ్రామ ప్రజల. గ్రామ పెద్దల సూచనలు, సలహాలు పాటిస్తూ ప్రజలకు సేవా కార్యక్రమాలు చేయడంలో తన వంతు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజల మధ్య ఉండి ప్రజల సమస్యలు తెలుసుకుని వాటిని గుర్తించి పరిష్కారం చేయడానికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. తనను ఎవ రైనా, ఎప్పుడైనా పిలిస్తే.. అందుబాటులో ఉండి వారి సమ స్యలను తెలుసు కుని తనవంతు సహాయంగా పరిష్కరించే ందుకు కృషి చేయడం జరుగు తుందన్నారు. ప్రజలకు సేవ చేయడమే తన బాధ్యతగా భావించడం జరిగిం దన్నారు. ప్రజల్లో ఒకటిగా ఉండి నిరు పేదల, బడుగు ,బలహీన వర్గాల కోసం సేవలు చేయడానికి తన వంతు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలకు నిరంతరంగా సేవ చేయడానికి ప్రయత్నిస్తున్నానని పేర్కొ న్నారు. రాబోయే రోజుల్లో మరింత గా ప్రజలకు దగ్గరుండి సేవ చేయ దానికి ప్రయత్నం చేయడం జరుగు తుందన్నారు. ప్రజలు ఎల్లప్పుడు సంతోషంగా ఉండాలని తనవంతుగా భావించడం జరుగు తుందన్నారు. తనపై ప్రజలు చూపిన ప్రేమ అనురాగాలు ప్రజల ప్రోత్సాహం మరువలేనివి అన్నారు.